లోపలి పేజీలలో...

- చండీ యాగాలు కాదు... ప్రభుత్వ విధానాలు మారాలి.
- బి.డి శర్మ... ఒక అద్భుత జీవితం
- వివిధ పంటలలో సస్యరక్షణ కార్యక్రమాలు
- తెలుగు రాష్ట్రాలలో భూమి ప్రశ్న
- చూడి పశువుల సంరక్షణ
- వినియోగదారులుగా రైతుల హక్కులు

తొలకరి

సుస్థిర వ్యవసాయ మాస పత్రిక

సంపుటి: 4 సంచిక: 8 హైదరాబాద్ జనవరి 2016 పేజీలు: 40 వెల: రూ. 20/-



సేంద్రియ పద్ధతులలో పండించిన ఉల్లిగడ్డలను **సహజ ఆహారం** బ్రాండ్‌తో నేరుగా మార్కెట్లోకి తెచ్చేందుకు సిద్ధమవుతున్న కడప జిల్లా గాయత్రి మహిళా రైతుల కో-ఆపరేటివ్ సభ్యులు

2016 - ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల వ్యవసాయదారులకు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

వ్యవసాయ కుటుంబాలకు ఆదాయ భద్రత చేకూరేలా, సన్న, చిన్న కారు రైతుల జీవనోపాధిని రక్షించేలా, రైతు ఆత్మహత్యలు ఆగిపోయేలా ప్రభుత్వ విధానాలు మార్చాలని బలమైన రైతు ఉద్యమాలను నిర్మిద్దాం.

విశాఖపట్నం జిల్లా చింతపల్లి, జి. మాడుగుల మండలాలలో ఆదివాసీ రైతులు రైతు స్వరాజ్య వేదిక, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్, ఆర్.డి.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో పోరాడి కౌలు రైతుల గుర్తింపు కార్డులను సాధించుకున్నారు. ప్రతి 5 గురు కౌలు రైతులు ఒక జాయింట్ లయబిలిటీ గ్రూపుగా ఏర్పడి, ప్రతి గ్రూపుకు స్థానిక బ్యాంకు నుండి 50,000 రూపాయల రుణం పొందారు. ఇది మిగిలిన కౌలు రైతులకు కూడా దారి చూపించే ఒక ప్రక్రియ.



రైతు ఆత్మ హత్య బాధిత కుటుంబాలకు, వారి పిల్లల చదువులకు అండగా ఉంటామన్న “గతి”

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ప్రముఖ కొరియర్ మరియు లాజిస్టిక్స్ సంస్థ “గతి” తమ సామాజిక బాధ్యతలో భాగంగా రైతు స్వరాజ్య వేదిక, మానవ హక్కుల వేదిక సహకారంతో 50 రైతు ఆత్మ హత్య బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసింది. భవిష్యత్‌లో రైతు ఆత్మ హత్య బాధిత కుటుంబాలలోని పిల్లల చదువులకు అండగా వుంటామని హామీ యిచ్చింది. రైతు ఆత్మ హత్య బాధిత కుటుంబాలలోని యువకులు 10వ తరగతి వరకు చదివి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుంటే తమ సంస్థలో అవకాశాలు వున్నాయని వారు తెలిపారు.



చిరుధాన్యాలను పండించుకుందాం... రైతు ఆత్మహత్యలు నివారిద్దాం

రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్న ప్రస్తుత తరుణంలో తక్కువ ఖర్చుతో కూడుకున్న చిరుధాన్యాల సాగు కొంత వరకు రైతు ఆత్మహత్యలను నివారించగలదని భావిస్తూ నల్గొండ జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో చిరుధాన్యాలను ప్రోత్సహించాలని కోరుతూ చిరుధాన్యాలు పండిస్తున్న దాదాపు 250 మంది రైతులు (అందులో 200 మంది మహిళా రైతులు) బహిరంగసభ, ర్యాలీ నిర్వహించారు. చిరుధాన్యాలకు గిట్టు బాటు ధర కల్పించాలని, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థలో, పాఠశాల, అంగన్‌వాడీలలో చిరుధాన్యాల ఆహారం ప్రజలకు ఇవ్వాలని ప్రదర్శకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు వచ్చే సంవత్సరం చిరుధాన్యాలను మరింత ఎక్కువగా సాగు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో “పిలుపు’ సంస్థ డైరెక్టర్ జనార్ధన్, స్వర భారతి మహిళా అధ్యక్షురాలు మంగమ్మ, రైతుస్వరాజ్య వేదిక నాయకులు కొండల్, స్థానిక తహసిల్దార్ నాగలక్ష్మి పాల్గొన్నారు.



KLVA102M271

తొలకరి

జనవరి 2016
సంపుటి : 4 సంచిక : 8
వెల 20/-

సంపాదకులు
డా॥ జి.వి.రామాంజనేయులు

సహ సంపాదకులు
కన్నెగంటి రవి
ఫోన్: 9912928422
ravi@csa-india.org

సంపాదక వర్గం
డా॥ టి.ఎ.వి.ఎస్. రఘునాథ్
జి. చంద్రశేఖర్
డా॥ జి. రాజశేఖర్

పబ్లిషర్ & ప్రింటర్
ఎం. లీలా ప్రసాద్

ముద్రణ
నవ్య ప్రింటర్స్, హైదరాబాద్.

వివరాలకు
ఎడిటర్, తొలకరి
12-13-445, వీధి నెం. 1,
తార్నాక, సికింద్రాబాద్ - 500 017
ఫోన్: 040-27014302 / 7735
www.tolakari.com

లోపలి పేజీల్లో

1. సంపాదకీయం .... కె. రవి 4
2. బి.డి.శర్మ... ఒక అద్భుత జీవితం .... ప్రొ॥ జి. హరగోపాల్ 6
3. కషాయాల ద్వారా తెగుళ్ళ నివారణ పద్ధతులు .... సుస్థిర వ్యవసాయ కేంద్రం 9
4. మినుములో సమగ్ర సస్యరక్షణ .... సుస్థిర వ్యవసాయ కేంద్రం 11
5. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో "భూమి ప్రశ్న" చరిత్ర, వర్తమానం, అవకాశాల చర్చ .... రవి కుమార్ 16
6. పంటకు మేలు చేసే పక్షులు .... సుస్థిర వ్యవసాయ కేంద్రం 21
7. చూడి పశువు సంరక్షణ .... పశుసంవర్ధక శాఖ 23
8. తెలంగాణా రాష్ట్రంలో మహిళా రైతుల స్థితిగతులు .... ఆశాలత 25
9. రైతు అనుకూల విత్తన విధానం కావాలి .... తెలంగాణా రైతు జేఏసీ 28
10. 'పల్లె కవిత్వం'... పొలమూ - పొగగొట్టమూ .... కోదూరి విజయకుమార్ 31
11. వినియోగదారులుగా వ్యవసాయదారుల హక్కులు .... రైతు స్వరాజ్య వేదిక 33
12. 'వ్యాఖ్య'... కొత్త భూసేకరణ, పునరావాస చట్టం కల్పించిన హక్కులను జీవోల ద్వారా కాలరాస్తున్న తెలంగాణా ప్రభుత్వం .... రవి కుమార్ 36

జల సంక్షేమం, సుఖ సంతోషాలకోసం, జగత్తు మొత్తం సుభిక్షంగా ఉండేందుకు

...లకులు చేయవలసినది దేవాలయాల పునరుద్ధరణ, చండీ యాగాలు కాదు

...మలు చేయవలసినది సరైన, సమగ్రమైన విధానాలు, సంక్షేమ పధకాలు

ప్రజల సంక్షేమం, సుఖసంతోషాల కోసం, జగత్తు మొత్తం సుభిక్షంగా వుండేందుకు ప్రభుత్వాలు సరైన, సమగ్రమైన ...నాలు రూపొందించి అమలు చేయాల్సి వుంటుంది. ఆకలి, పేదరికం, అప్పులలో కూరుకుపోయి సంక్షోభంలో వున్న ...ుంబాలను తక్షణమే ఆదుకునేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ పధకాలను అమలు చేయాల్సి వుంటుంది. అందుకోసం ...ట్‌లలో నిధులను భారీగా కేటాయించి ఖర్చు చేయాల్సి వుంటుంది. అమలు చేస్తున్న కార్యక్రమాలు, నిధుల ఖర్చు వివరాలను ...ల ముందు పారదర్శకంగా వుంచవలసి వుంటుంది. ప్రజలకు జీవితం పట్ల భరోసా ఇచ్చే ప్రచార కార్యక్రమాలను పెద్ద ...ున చేపట్టాల్సి వుంటుంది

ఇది కాకుండా ప్రభుత్వాలు, ప్రభుత్వాధినేతలు ప్రజల సంక్షేమం పేరుతో ఇంకేమి చేసినా అది ప్రజల దృష్టిని పక్క ...ి పట్టించడానికే. ప్రజల అన్ని బాధలకూ కారణాలను భగవంతుడి మీదకో, ప్రకృతి మీదకో తోసేసి తమ బాధ్యత ఏమీ ...న్నట్లుగా వ్యవహరించే పాలకుల పట్ల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాల్సి వుంటుంది. రాజరిక వ్యవస్థలూ, ఫ్యూడల్ ...వస్థలూ కూలిపోయాయనీ, ప్రజాస్వామిక వ్యవస్థలు పరిఢవిల్లుతున్నాయనీ భ్రమించే, భావించే వారికి ప్రభుత్వాల పాలనా ...ు, దేవాలయాల పునరుద్ధరణ, గోదావరి పుష్కరాలు, చండీ యాగాల పేరుతో పాలకులు పెంచి పోషిస్తున్న సంస్కృతి, ...నుసరిస్తున్న సాంప్రదాయాలు, ప్రచారం చేస్తున్న అంధ విశ్వాసాలు కనువిప్పు కలిగించాలి.

రాజ్యాంగం స్పష్టంగా రెండు విషయాలను చెబుతున్నది. ప్రభుత్వాలు ప్రజలలో శాస్త్రీయ దృక్పధాన్ని పెంచేందుకు ...ృత్నించాలనీ, పాలకులు తమ స్వంత మత విశ్వాసాలను ప్రభుత్వ పాలనా వ్యవహారాలకు దూరంగా వుంచాలనీ. కానీ ...ిగుతున్న తతంగాలను చూస్తే పాలకులకు రాజ్యాంగం చెబుతున్న విషయాల పట్ల ఏ మాత్రం గౌరవం లేదన్నట్లుగా, ...జ్యాంగ స్ఫూర్తి ఏ మాత్రం పట్టనట్లుగా కనిపిస్తున్నది. ఒక వైపు 10,000 జనాభాకు ఒక మద్యం దుకాణాన్ని ప్రారంభించి ...ల బలహీనతలను సొమ్ము చేసుకుంటున్న ప్రభుత్వాలు, మరో వైపు చండీ యాగాల పేరుతో ప్రజలను మతం మత్తులోనూ, ...ధ విశ్వాసాల ఊబిలోనూ దించుతున్నాయి. ఈ రెండు కార్యక్రమాల వెనుకా ఒక బలమైన కుట్ర కనిపిస్తున్నది. ప్రజలు ...ప్పటికీ చైతన్య వంతులు కాకుండా వుండడం, తాము అనుసరిస్తున్న తప్పుడు, ప్రజా వ్యతిరేక పాలనా విధానాలను ...్నించకుండా వుండడం. తమ కష్టాలకు నిజమైన కారణాలను, కారకులను గుర్తించకుండా వుండడం.

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన చండీయాగం ఆయన వ్యక్తిగత హోదాలో నిర్వహించినట్లుగా ఆయన, ...ున సన్నిహితులు ప్రకటిస్తున్నారు. ఆయన స్వంత ఖర్చుతోనే దానిని నిర్వహించినట్లుగా, ప్రభుత్వానికేమీ ఆ కార్యక్రమంతో ...బంధం లేదన్నట్లుగా ప్రకటిస్తున్నారు. యాగం ఆయన స్వంత వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించడం తప్ప, మిగిలిన ...ర్యక్రమాలన్నీ ప్రభుత్వ ప్రత్యక్ష పర్యవేక్షణలోనే జరిగాయని చూసిన వారికి ఎవరికైనా అర్థమవుతుంది. చండీ యాగానికి ...హ్వాన పత్రికలు అందించడానికి ఆయన విమాన ఖర్చులు ఎవరు భరించారు? మంత్రులు, శాసనసభ్యులు అక్కడే ఉండి ...ర్పాట్లను పర్యవేక్షించడానికి, వారికి జీతాలను ఎవరు చెల్లించారు? వేల మంది పోలీసులు అక్కడ భద్రతా ఏర్పాట్లను

నికి వారికి వేతనాలను ఎవరు చెల్లించారు? మొత్తం
ు స్తంభింపచేసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో
రాష్ట్ర పాలనా యంత్రాంగ మంతా ఏ హోదాలో దీక్షా
ధరించి యాగానికి హాజరయ్యారు. అధికారులందరూ
ల్లో సెలవు తీసుకున్నారా? రాష్ట్ర ప్రభుత్వ అధిపతి
ఏ హోదాలో అన్ని రోజులూ అక్కడే తిష్ట వేశారు?
మూర్తులు, కేంద్ర మంత్రులు ఏ హోదాలో అక్కడికి
యాగంలో భాగస్వాములయ్యారు? ఒక లౌకిక
లో ఒక ప్రభుత్వాధినేత ఒక మత సాంప్రదాయాన్ని
వడమే అనైతికమైతే, రాజ్యాంగ అధినేతలందరూ
ని దానికి హాజరు కావడం ఏ రకమైన చట్టబద్ధత?
వ్వం, ఈ యాగం కోసం ఎంత ఖర్చు చేసిందో
ంగంగా ప్రకటించాలి. ఈ యాగం నిర్వహించేందుకు
వనరులు ఎలా సమకూరాయో యాగకర్త కూడా
ంగంగా ప్రజల ముందు ఉంచాలి.

అసలు ప్రజల జీవితాలు సంక్షోభానికి ఉండడానికి,
ంతోషాలు లేకుండా పోవడానికి కారణాలేమిటో
ంచాలి. పర్యావరణం పూర్తిగా ధ్వంసమై,పదే పదే
్ని కరువులు ఎందుకు పీడిస్తున్నాయో లోతుగా
నం చేయాలి. పాలకులు అనుసరిస్తున్న అభివృద్ధి
యే ఈ మొత్తం పరిస్థితికి కారణం. రాష్ట్రంలో నూటికి
ిదిగా ఉన్న గ్రామీణ ప్రజల కుటుంబాలు తీవ్రమైన
ంక్షోభంలో కూరుకుపోయాయి. అప్పులలో కూరుకు
ు. వారికి వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు.
లు సరిపోవడం లేదు. పంటల ఉత్పత్తి ఖర్చులతో
జీవన వ్యయం కూడా భారీగా పెరిగి పోతున్నది.
రాష్ట్రంలో 26,000 మంది, రాష్ట్రం ఏర్పడ్డాక 1,800
రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ పరిస్థితి
ంచడానికి ప్రధాన కారణం ప్రభుత్వాలు అనుసరిస్తున్న
య, ఆర్థిక విధానాలే.

వ్యవసాయాన్ని పునరుద్ధరించడానికి నిధులు కేటాయించకుండా, న్యాయమైన లాభసాటి ధరలు ప్రకటించకుండా, వ్యవసాయానికి బ్యాంకు రుణాలు, పంటల బీమా అందించకుండా, గ్రామాలలో మౌలిక సౌకర్యాలు కల్పించకుండా, నిజంగా వ్యవసాయం చేస్తున్న పేద రైతులకు భూమిని అందించకుండా, చిన్న సన్నకారు రైతులకు వుపయోగపడే సబ్సిడీ పథకాలను ప్రవేశ పెట్టకుండా, ఖర్చు తగ్గించే సుస్థిర వ్యవసాయ పద్ధతులకు ప్రోత్సాహం అందించకుండా, వ్యవసాయ కూలీలకు తగినంత ఉపాధి చూపించకుండా ప్రభుత్వాలు దశాబ్దాలుగా అనుసరించిన విధానాల వల్లే రాష్ట్రం సంక్షోభంలో వుంది. ప్రజలు కష్టాలలో కూరుకుపోయారు.

విద్యార్థులకు సరైన విద్యా సౌకర్యాలు లేవు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవు. కార్మికులకు కార్మిక చట్టాల అమలు ఊసే లేదు. ప్రజలకు సరైన ఉచిత వైద్య సౌకర్యాలు లేవు. పర్యావరణాన్ని కాపాడుకునే పద్ధతులూ, విధానాలూ లేవు. పారిశ్రామిక వేత్తలకు, కంపెనీలకు సహజ వనరులు దోచిపెట్టడం, వాళ్ళు పర్యావరణాన్ని కాలుష్య భరితం చేసేలా పరిశ్రమలు స్థాపించడం, లక్షలాది ఎకరాల భూములు బీడుగా ఉండిపోవడం.. యివన్నీ రాష్ట్రం సుభిక్షంగా వుండకుండా చేస్తున్నాయి . ఈ సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకుని పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకే ఉంటుంది. దానికి తగిన ప్రణాళికలను రూపొందించాల్సిన బాధ్యత పాలకులకే ఉంటుంది .

స్మార్ట్ నగరాలు, స్మార్ట్ గ్రామాల గురించి మోతెక్కిస్తున్న పాలకులు ముందు తమలో వున్న వెనుకబడిన ఆలోచనలను వదిలించుకుని, నాగరిక, ఆధునిక, శాస్త్రీయ భావాలను పుణికి పుచ్చుకోవాల్సి వుంటుంది. మతాన్ని, వ్యక్తిగత విశ్వాసాలను పాలనా వ్యవహారాలకు దూరంగా వుంచవలసి వుంటుంది. లౌకిక రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టాల్సి వుంటుంది. పాలకులు అలా వ్యవహరించేలా ప్రజలు చైతన్య వంతంగా పోరాడాలి.

- కె. రవి...

ఆదివాసీ ప్రజల బంధు

బి.డి. శర్మ... ఒక అద్భుత జీవితం

- ప్రొ॥ జి. హరగోపాల్

అర్ధరాత్రి నా సెల్‌ఫోన్ మోగడంతో ఏదో ఒక విషాద వార్త వినవలసి రావచ్చు అనే అనుమానంతోనే ఫోన్ తీసాను. అటు వైపు బీబీసీ నుంచి మాట్లాడుతున్నామని, అరుదైన ఐఏయస్ అధికారి బి.డి. శర్మ గారి మరణం పట్ల మీ స్పందన ఏమిటి అని అనడంతో శర్మ గారు మరణించిన వార్త నాకు తెలిసింది. దాదాపు పది నిముషాలు ఆయన వ్యక్తిత్వాన్ని గురించి, ఆయనతో నా సాన్నిహిత్యాన్ని గురించి, ఛత్తీస్‌గఢ్‌లో అలెక్స్‌పాల్ మీనన్‌ను మావోయిస్టు పార్టీ అదుపులోకి తీసుకొని మమ్మల్ని మధ్యవర్తులుగా పిలిచిన సందర్భంలో ఆయనతో నా అనుభవాన్ని వివరించాను. ఆశ్చర్యంగా బీబీసీ అంత అర్ధరాత్రి తమ శ్రోతలకు బి.డి. శర్మ గురించి తెలియజేయాలని తాపత్రయపడితే, మన దేశ మీడియాకి ఆయన మరణాన్ని గురించి కనీసం వార్తగానైనా చెప్పాలనే స్పృహ లేకపోవడం అది చేసుకున్న అధ్వాన్న స్థితి. ప్రపంచీకరణ అభివృద్ధి నమూనాలో కొట్టుకుపోతున్న మీడియాకు ఒక ఐదు ఆరు దశాబ్దాల పాటు ఈ దేశ పేద ప్రజల గురించి ముఖ్యంగా గిరిజనుల కొరకు అహోరాత్రులు తపించి, శ్రమించిన ఒక అధికారి గురించి చెప్పే సమయం కానీ, చెప్పాలనే చైతన్యం కానీ ఎందుకు వుంటుంది? బస్తర్ కలెక్టర్‌గా ఆయన చేసిన పనులను కథలు కథలుగా ప్రజలు ఆ ప్రాంతంలో చెబుతూ వుంటే జానపద కథా నాయకులు గుర్తుకొస్తారు. అబూజ్ మాడ్ (కనిపించని పర్వతం)ను కాలినడకన రెండు మూడు పర్యాయాలు దాటిన శర్మ గురించి చెపితే జానపద కథే గుర్తుకొస్తుంది.

బ్రహ్మదేవ్ శర్మ మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ పట్టణంలో జన్మించారు. గణిత శాస్త్రంలో డాక్టరేటు డిగ్రీ పొంది 1952-53 సంవత్సరంలో అంటే రాజ్యాంగం అమలులోకి వచ్చిన తొలి రోజులలోనే సివిల్ సర్వీస్‌లో చేరారు.

బి.డి. శర్మ మరణంతో ఈ దేశ గిరిజనులు ఒక ప్రజాస్వామ్య గొంతును కోల్పోయారు.

1949న రాజ్యాంగ సభ ఆమోదించడంతో భారత ప్రజలకి స్వాతంత్రం, రాజ్యాంగపర హక్కులు లభిస్తే, ఆరోజే



ఈ దేశంలోని గిరిజనులు తమ స్వేచ్ఛను, తమ సహజమైన హక్కులను (Natural Rights) కోల్పోయారని కరాఖండిగా అన్ని వేదికల మీది నుంచి ఆయన చెప్పేవారు. బ్రిటిష్ వాళ్ళు అడవి సంపదను దోచుకోవడానికి తెచ్చిన ఎమినెంట్ డొమేన్ (Eminent Domain) అనే భావనను రాజ్యాంగం పునర్ నిర్వచించే బదులు దానికి చట్టబద్ధత కల్పించడంతో, ఈ దేశ గిరిజనుల స్వేచ్ఛాయుత జీవితం రాజ్య ఆధిపత్య అధికారానికి ముడివేయబడడంతో, గిరిజనులు ఎంత విలవిలకొట్టుకున్నా ఆ బంధం నుంచి బయటపడలేక పోతున్నారని బాధపడేవారు. ఈ విషాదాన్ని గురించి కేబినెట్‌లో మంత్రులకు, ప్రధాన మంత్రులకు వివరించేవారు, వాళ్ళతో వాదించే వారు. జాతీయ అంతర్జాతీయ వేదికల మీద సవాలు చేసేవారు. విస్తృతంగా దాని గురించి రాసేవారు. బి.డి. శర్మ మరణంతో ఈ దేశ గిరిజనులు ఒక ప్రజాస్వామ్య గొంతును కోల్పోయారు. ముఖ్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం బస్తర్ ఆదివాసీలను, వాళ్ళ పోరాటాలను అణచడానికి సైన్యాన్ని ప్రధానంగా వాయు సేననే పంపించాలని నిర్ణయం తీసుకున్న సందర్భంలో శర్మ గారు మన మధ్య లేకపోవడం పూడ్చలేని లోటు.

బి.డి. శర్మ దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ఏ బాధ్యతలో వున్నా ఆయన ఆవేదన, ఆలోచన అంతా ఆదివాసీల చుట్టే. ఇందిరాగాంధీ చేసిన ఏ విధాన నిర్ణయంలోనైనా శర్మగారి పాత్ర, ప్రభావం వుంది. బి.డి. శర్మకు స్వార్థం, స్వప్రయోజనం లేదని, ఆయన చాలా నిస్వార్థంగా గిరిజనుల శ్రేయస్సు

కోరుకుంటున్నారని అవగాహన చేసుకున్న ఇందిరాగాంధీ శర్మ లాంటి అధికారులు ఇచ్చే ఏ సలహా అయినా విలువైంది అని భావించేది. ఆయన ఇచ్చిన ప్రతి సలహాకు ఆమె సానుకూలంగా స్పందించి ఒక్కొక్కసారి రాసిన నోట్‌ను చదవకుండా నిర్ణయాలు తీసుకునేదని శర్మగారే ఒక సందర్భంలో నాతో అన్నారు. విధానపరంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ నెలకొల్పాలనే నిర్ణయం తీసుకున్న తర్వాత ఆ బాధ్యతను శర్మగారు తీసుకోవాలని ఆమె కోరుకోవడం వల్ల ఆయనను ఈ కమిషన్‌కు మొట్టమొదటి ఛైర్మన్‌గా నియమించారు. అయితే ఈ బాధ్యత తీసుకోవాలని ఇందిరాగాంధీ కోరినప్పుడు శర్మ గారు తాను ఒకే ఒక్క రూపాయి పారితోషికం తీసుకుంటానని చెబుతూ తన పనిలో ఆమె కానీ ఇతర అధికారులు కానీ జోక్యం చేసుకోవద్దనే షరతు పెట్టారు. ఇందిరాగాంధీతో ఇలా మాట్లాడగలిగిన అధికారులు చాలా తక్కువ. ఆమె ఆ షరతుకు అంగీకరించాకే తాను ఆ బాధ్యతలు తీసుకున్నారు.

ఇందిరాగాంధీ మరణంతో రాజీవ్ ప్రధానమంత్రి బాధ్యత తీసుకున్నాక, శర్మ గారు ఆయనను కలిసిన ఒక సందర్భంలో "శర్మగారూ మీ హోదా ఏమిటి?" అని అడిగితే, "రాజీవ్! మీ వ్యవస్థ విలువల చట్రంలో మనుషుల హోదాను డబ్బులతో కొలుస్తారు. నా పారితోషికం ఒకే ఒక్క రూపాయి. కానీ నేను జీవితంలో ఎన్నడూ ఎవ్వరికీ అమ్ముడుపోను, అది నా హోదా" అని చెబితే. రాజీవ్ గాంధీ లేచి నిల్చున్నారట! మరో సందర్భంలో పేదవాళ్ళకు ప్రభుత్వం పెట్టే ఒక్క రూపాయి ఖర్చులో కేవలం 15 పైసలు మాత్రమే వాళ్ళకు చేరుతున్నాయి అని అంటే, శర్మ గారూ అది నిజమే కానీ, ఆ ఒక్క రూపాయి ఆదాయం ప్రభుత్వానికి ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పండి, అంటే ఆ రూపాయి పేదవాళ్ళ శ్రమ నుంచే వచ్చింది అని చెప్పగలిగిన నిజాయితీ, ధైర్యం ఒక్క శర్మగారికే సాధ్యమైంది. అలాగే షిల్లాంగ్‌లోని నెహ్రూ (North Eastern Hill University)లో స్థానిక సమస్యల వలన విశ్వవిద్యాలయ వీసీ హత్యగావించబడ్డప్పుడు వీసీగా వెళ్ళడానికి ఎవ్వరూ సిద్ధంగా లేనప్పుడు ఇందిరాగాంధీ స్వయాన ఆ బాధ్యత శర్మగారు తీసుకోవాలని కోరారు. తన పనిలో ఎవ్వరూ జోక్యం చేసుకోవద్దనే షరతు మీదే ఆ బాధ్యత తీసుకుని పట్టాలు తప్పిన విశ్వవిద్యాలయాన్ని దారిలో పెట్టగలిగారు. అప్పటి అధ్యాపకులు బి.డి. శర్మ గురించి, ఆయన పాలనా శైలి గురించి కథలు కథలుగా చెబుతారు.

శర్మ గారు ఆదివాసీల హక్కుల పట్ల నిర్భయంగా మాట్లాడడం వలన ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ పరోక్ష మద్దతుతో మైనింగ్ మాఫియా, ముఖ్యంగా మతోన్మాదులు ఆయన మెడలో చెప్పులదండ వేసి, నగ్నంగా ఊరేగించారు. ఆ సంఘటన గురించి అడిగితే జీవితంలో ఇలాంటి సంఘటనలకు సంసిద్ధంగా వుండాలి' అంటూ, అప్పటి ముఖ్యమంత్రే పబ్లిక్‌గా 'శర్మ బస్తర్‌లో ఎలా తిరుగుతున్నారు ఎందుకు తిరగనిస్తున్నారు? అని అన్నాడంటే వాళ్ళకు చట్టం మీద ఏం గౌరవం వుంది అని అన్నారు శర్మ.

మనిషిగా బి.డి. శర్మతో పనిచేస్తే కొన్ని మనం నమ్మలేని అనుభవాలు కలుగుతాయి. ప్రధానంగా ఆయనకు శారీరక సౌఖ్యాలు లేదా అవసరాలు చాలా తక్కువ. ఛత్తీస్‌గఢ్‌లో మధ్యాహ్నం 40 డిగ్రీల కంటే ఎక్కువ ఎండ మండుతుంటే ఒక గిరిజన గూడెంలో వాళ్ళు వేసిన నులక మంచం మీద గుర్రుపెడుతూ నిద్రపోయాడు. ఆయన లేచిన తర్వాత 'ఇంత ఎండలో ఎట్లా నిద్ర పట్టింది' అని మేమంటే 'నిద్రకు ఎండకు ఏం సంబంధం' అని ఆయనపుడు అంటే ఆశ్చర్యం కలగక ఏమౌతుంది. అలాగే ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సభకు పిలిస్తే మండుటెండలున్న కాలంలోనూ ఏసీ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణం చేయనని, అలాగే హోటల్‌లో ఏసీ గది వద్దని వాటిని క్యాన్సిల్ చేయించారు. అలాగే మద్రాసులో జరిగిన ఒక విద్యా సదస్సులో చివరి రోజు ఆయన ముఖ్య అతిథి. సభ ముగుస్తూనే మీరు ఎక్కడికి వెళ్ళాలి అని అడిగితే, తెలియదు ఎక్కడికో ఒక చోటికి పోవాలి అన్నాడు. ఏం చేయాలో తోచక నా గదిలోనే వుండండని గదికి తీసుకెళ్ళాను. ఆ అతిథి గృహం వాళ్ళు ఆ రాత్రి భోజన సదుపాయం లేదు అని అంటే, సరే రేపు తిందాం అని అన్నప్పుడు కూడా ఆశ్చర్య పోయాను. ఈ కాలంలో మనుషులు కేవలం శారీరక సౌఖ్యాల కొరకే జీవిస్తున్నారు. జీవిత అర్థాన్నంత ఆ స్థాయికి కుదించిన సందర్భంలో, ఒక మానవీయ సమాజ సాధనే జీవిత లక్ష్యంగా పెట్టుకున్న శర్మ గారికి శరీరం సామాజిక లక్ష్యసాధనకు ఒక సాధనం మాత్రమే. నిద్ర, తిండి, ఆకలి లాంటి శారీరక అవసరాలను పట్టించుకోకపోవడం యోగులకే సాధ్యం అని విన్నాం. అలా చూస్తే ఆయన యోగి బి.డి. శర్మే.

ఢిల్లీలో శర్మ గారు వుండే ఇల్లు ప్రతి వాళ్ళని ఆశ్చర్య పరుస్తుంది. పాత ఢిల్లీ హజ్రత్ నిజాముద్దీన్ రైల్వేస్టేషన్ దగ్గర ఒక మురికివాడలో ఇల్లు. ఒక చిన్న గది, గది నిండా పుస్తకాలు. ఇక ఏ ఇతర సౌకర్యాలు లేవు. తలుపులు తాళాలు లేని ఇల్లు. ఒక సందర్భంలో ఒక జాతీయ ఎలక్ట్రానిక్ చానెల్ మహిళా రిపోర్టర్ మమ్మల్ని ఇంటర్వ్యూ చేయడానికి ఆ ఇంటికి వచ్చి, శర్మ జీవించే పద్ధతి చూసి చలించిపోయి ఏడ్వడం మొదలు పెట్టింది.

గత రెండు మూడు ఏళ్ళుగా ఆయన జ్ఞాపకశక్తి తగ్గుతూ వచ్చింది. ఆ జబ్బుకు ఇంత వరకు సరియైన ట్రీట్‌మెంట్ లేదు. దాంతో ఆయనను ఢిల్లీ నుండి స్వంత పట్టణం గ్వాలియర్‌కు షిఫ్ట్ చేసారు. చివరి దశలో నాకు కానీ, వి.వి.కి కానీ బస్తర్ ఆదివాసీ ప్రాంతాలకు ఎప్పుడు పోదాం అని అడిగేవారు. అబూజ్‌మాడ్‌లో మళ్ళీ పాదయాత్ర చే‹ తాను ప్రేమించిన ఆదివాసీల మధ్య సమయం గ‹ గాఢమైన కోరిక చివరి దశలో వుండేది. భౌతికంగా వెళ్ళలేకపోయినా బస్తర్ ప్రజల సమిష్టి జ్ఞాపకంలో పోరాటాలలో, ప్రతిఘటనలో శర్మ గారి కృషి, జ్ఞాపకాలు ప్రయాణం చేస్తూనే వుంటాయి. శర్మ లాంటి అద్భుత అరుదైన అధికారి మానవ సమాజానికి ఎక్కడైనా, ఎ‹ ఏ తరానికైనా ఆదర్శప్రాయుడే. ఇలాంటి జీవితానికి ఏ శాశ్వతత్వం వుంటుంది. అని అనిపిస్తుంది.

కరువు మాన్యువల్‌ను రైతుల ప్రయోజనాలకనుగుణంగా తీర్చిదిద్దా‹

'తెలంగాణా విద్యావంతుల వేదిక' ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

ప్రస్తుతం అమలులో వున్న కరువు మాన్యువల్ తెలంగాణా రాష్ట్ర వర్షాధార ప్రాంత వ్యవసాయదారులకు, ‹ ప్రజలకు ఏ మాత్రం ప్రయోజనకరంగా లేదనీ, కరువును, వర్షాభావాన్నీ, డ్రైస్పెల్‌ను గుర్తించే ప్రక్రియలో సమస్యలున్నాయనీ కరువు మాన్యువల్‌లో సమగ్రమైన మార్పులు చేయడం ద్వారా, రైతులకు ప్రయోజనం కల్పిం‹ 21-12-2015న హైదరాబాద్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తెలంగాణా విద్యా‹ వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు చర్చలో పాల్గొన్నారు. పర్యావరణ పరంగా తీ‹ మార్పులు వస్తున్నాయనీ, తెలంగాణా రాష్ట్రం పదే పదే కరువు, వర్షాభావ పరిస్థితులలో చిక్కుకుంటుందనీ, బీటీ పత్తి పంటగా రాష్ట్రాన్ని ఆక్రమించడం కూడా పరిస్థితి తీవ్రతకు కారణమవుతుందనీ, వర్షాధార ప్రాంతాలకు అనుగు‹ పంటల విస్తీర్ణం (చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనె గింజలు) తగ్గిపోతుందనీ, పైగా పడిన వర్షాన్ని క్షేత్రస్థా‹ సంరక్షించుకునే విధానమేదీ లేకపోవడం వల్ల, భూ గర్భజలాలు అడుగంటి పోతున్నాయనీ, రసాయన ఎరువుల వి‹ వినియోగం వల్ల, భూమిలో కర్బన శాతం క్రమంగా తగ్గిపోతుందనీ, చెట్టుకూడా సరిగా లేక, పొలాలూ, వూళ్ళూల ఎడా‹ తలపిస్తున్నాయనీ వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీరు, కరువు కాలంలో ఉపాధి, సరైన వేతనాలు, పశు‹ గ్రాసం అందించడం ద్వారా, పంటలకు సమగ్ర బీమా సౌకర్యం కల్పించడం ద్వారా ఆదాయ రక్షణ, కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అన్ని రైతు సంఘాలతోనూ, గ్రామీణ ప్రాంత ప్రజా సంఘాలతోనూ చర్చించి కరువు మాను‹ తుది రూపు ఇవ్వాలని వక్తలు కోరారు.

శాశ్వత కరువు - నివారణ మార్గాలు అనే అంశం పై రౌండ్ టేబుల్ సమావేశం

మహబూబ్‌నగర్ జిల్లా నారాయణ్ పేట్ రెవిన్యూ డివిజన్ కేంద్రంలో రైతుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో కరువు - నివారణ మార్గాలు అనే అంశం పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రిటైర్డ్ జస్టిస్ కుమార్, రైతు స్వరాజ్య వేదిక నాయకులు కొండల్ ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. గత 20 సంవత్సరాలుగా కరువులు వస్తున్నా ప్రభుత్వం స్పందన లేని కారణంగా వేలాది మంది ప్రజలు గ్రామాల నుండి వలసలు వెళ్ళి పోతు రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని సమావేశంలో పాల్గొన్న రైతులు అభిప్రాయపడ్డారు.

కషాయాల ద్వారా తెగుళ్ళ నివారణ పద్ధతులు

పురుగుల నియంత్రణలో కషాయాల వాడకం చాలా వరకు ప్రాచుర్యము పొందినదే. ఈ కషాయాల వాడకము అనేది తెగుళ్ళ యాజమాన్యంలో అంత ప్రాచుర్యము లేదు. ఎందుకంటే తెగుళ్ళ యాజమాన్యంలో సమగ్ర పద్ధతులలో ఇది కూడా ఒక భాగమే. ఈ కషాయాల పిచికారి తెగుళ్ళ వ్యాప్తిని నిరోధించి, తెగులు కారకానికి ప్రతికూల వాతావరణాన్ని ఏర్పరుస్తుంది. దీనికోసం చాలా రకాల పద్ధతులు చాలా మంది రైతులు ప్రయత్నించి మంచి ఫలితాలు సాధించారు. అంతేకాకుండా అనాదిగా మన పెద్దలు కొన్ని రకాల చెట్ల కషాయాలు తెగుళ్ళ యాజమాన్యంలో ఉపయోగించేవారు. కొన్ని పద్ధతులు శాస్త్రవేత్తలు కూడా తమ పరిశోధనలలో కొన్ని రకాల కషాయాలు కొన్ని తెగుళ్ళకు పనిచేస్తాయని కనుగొన్నారు. వాటన్నిటి సంకలనం క్రింద పొందుపరుస్తున్నాము.

ఉత్తరేణి కషాయం :

ఉత్తరేణి మొక్క నుండి తీసిన కషాయం చాలా రకాల శిలీంధ్రాల నివారణకు పనిచేస్తుంది. ఇది ముఖ్యముగా శిలీంధ్ర బీజాలను చపంద నుండి, శిలీంధ్ర బీజాలు మొలకెత్తుటను కూడా ఆపివేస్తుంది. ఉత్తరేణి కషాయం బోట్రైటిష్ తెగులు నివారణకు బాగా పనిచేస్తుందని చాలా శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

కుక్క తులసి కషాయం :

కుక్కతులసి మొక్కకు స్వతహాగా శిలీంధ్రనాశక గుణం ఉన్నది. దీనిని సంప్రదాయంగా మన ఇండ్లలో పుండ్లకు కూడా వాడుతుంటారు. కుక్క తులసి మొక్కలలో వచ్చు మచ్చలకు, అందులోను ఆల్టర్నేరియా ఆకుమచ్చ యొక్క శిలీంధ్ర తంతువుల పెరుగుదలను అరికట్టుటలో బాగా పనిచేస్తుంది. సుమారు 5 నుండి 6 కిలోల కుక్క తులసి ఆకులను తీసుకొని 5 లీటర్ల నిటిలో కలిపి బాగా ఉడకబెట్టాలి. బాగా ఉడికిన రసం తీసుకొని చల్లార్చి 100 లీటర్ల నీటిలో కలిపి కొంచెం సర్ఫు కాని లేదా కుంకుడుకాయ రసం కాని కలుపుకొని ఎకరానికి పిచికారీ చేసుకోవచ్చు.

పశువుల పేడ - మూత్రం - ఇంగువ కషాయం :

పశువుల పేడ-మూత్రం-ఇంగువ ద్రావణం చ రకాల తెగుళ్ళ యాజమాన్యంలో పనిచేస్తుంది. ఇంగు స్వతహాగా శిలీంధ్రనాశక గుణం ఉన్నది. దీనిలో సల్ఫర్ ందుట వలన శిలీంధ్రనాశక గుణం కలిగి వుంటుంది. కషాయం వరిలో వచ్చు అన్ని రకాల తెగుళ్ళకు పనిచేస్తు ఈ కషాయాన్ని చాలామంది రైతులు అగ్గి తెగులు వాడినప్పుడు అగ్గి తెగులు వ్యాప్తి నిరోధించబడినది. దీని పశువుల పేడ బ్యాక్టీరియా తెగుళ్ళకు కూడా పనిచేస్తుంది

మారేడు పత్రం - పశువుల మూత్రం కషాయం :

వరిలో వచ్చు అన్ని తెగుళ్ళకు మరియు చాలా ర తెగుళ్ళ నివారణకు బేళ పత్రాలు ఒక కిలో తీసుకొని లీటర్ల నీటిలో ఉడకబెట్టి చల్లార్చి దీనిలో 5 లీటర్ల పశు మూత్రం కలిపి, మరలా 100 గ్రాముల సున్నం కలిపి దీ 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవచ్చు.

నిమ్మగడ్డి కషాయం :

నిమ్మగడ్డి కషాయం ముఖ్యముగా భూమి ద్వారా వ చెందు తెగుళ్ళ యాజమాన్యంలో బాగా పనిచేస్తుంది. మాక్రోఫోమినా ఫాసియోలినా అనే శిలీంధ్రము కు కలుగజేస్తుంది. ఈ తెగులు నివారణలో బాగా పనిచేస్తు

తులసి కషాయం :

తులసి ఆకుల సాంప్రదాయకంగా మనకు ఎం పవిత్రమైనది. మన ఇళ్ళముందు దీనిని పెంచుకొని ప కూడా చేస్తారు. దీని నుండి వెలువడు ఆల్కలాయిడ్లు అ మాదిరిగా పనిచేస్తాయి. వీటి నుండి కషాయం తీసి ఉపయో చాలా రకాల తెగుళ్ళు నియంత్రించబడతాయి. మామూల మనకు గాయాలు అయినప్పుడు కూడా తులసి ఆకుర వేస్తుంటాము.

కానుగ కషాయం :

ఒక ఎకరాకు 5 కిలోల కానుగ పప్పును తీసు బాగా మెత్తగా రుబ్బి ఒక గుడ్డలో చుట్టి రాత్రంత నానబెట్టాలి. ఈ నానబెట్టిన దానిని తీసుకొని ఒక పాత్ర మెత్తగా అదుముతూ రసాన్ని తీయాలి. దీనిని 100 లీ నీటిలో కలుపుకొని ఒక ఎకరా పిచికారీకి వాడుకోవ

కానుగ పురుగుల నివారణలోనే కాకుండా తెగుళ్ళ నివారణలో బాగా పనిచేస్తుంది.

విప్ప కషాయం :

విప్ప బద్దలు మన అడవులలో విస్తారంగా దొరుకుతాయి. వీటికి తెగుళ్ళ యాజమాన్యంలో చాలా పాత్ర ఉంది. దీనినుండి గిరిజనులు సారా తీస్తుంటారు. విప్ప తెగుళ్ళ యాజమాన్యంలో మన భారతదేశంలో సంప్రదాయంగా వాడేవారని విన్నీపియెరా అనే ఆమె తన పుస్తకం 'టెండింగ్ ది ఎర్థ్'లో పేర్కొన్నారు. విప్పలో ఉండే చాలా రకాల ఆల్కలాయిడ్లు తెగుళ్ళ యాజమాన్యంలో శిలీంధ్ర తంతువుల పెరుగుదల నిలిపివేయుటలో పాత్ర వహిస్తాయి. దీని వలన వ్యాధి వ్యాప్తి ఆగిపోతుంది.

వేప ఆకుల కషాయం :

వేప ఆకులు 10 కిలోలు బాగా రుబ్బి కషాయం తీసి కుంకుడు కాయ రసం కలిపి పిచికారీ చేసిన ఆల్టర్నేరియా ఆకుమచ్చ తెగులు నియంత్రించబడుతుంది.

ఉల్లి కషాయం :

ఉల్లిలో ఉండే ఆల్కలాయిడ్లు కూడా చాలా రకాల వ్యాధుల నియంత్రణలో ఉపయోగపడుతుంది. ఉల్లి కషాయం వ్యాధి కారకాల తంతువుల పెరుగుదల నిలిపివేయుటలోను, తెగులు కారకాల బీజాల మొలకెత్తుటను నియంత్రిస్తాయి.

పారిజాతం కషాయం :

దీని ఆకుల నుండి తీసిన కషాయం బ్యాక్టీరియా తెగుళ్ళ నియంత్రణలో బాగుగా పనిచేస్తుంది.

గంగరావి కషాయం :

ఈ చెట్టు ఆకుల కషాయం రైజోక్టోనియా కుళ్ళు తెగులు నియంత్రించుటలో బాగుగా పనిచేస్తుంది. ఇది ఆ శిలీంధ్రము పెరుగుదలను నిలిపివేస్తుంది.

వెల్లుల్లి కషాయం :

వెల్లుల్లి కషాయం పురుగుల నియంత్రణలోనే కాకుండా తెగుళ్ళ నివారణలో కూడా చాలా ఉపయోగపడుతుంది. అరకిలో వెల్లుల్లి గడ్డలు తీసుకొని బాగా రుబ్బి దీనిని ఒక గుడ్డలో చుట్టి పావు లీటరు కిరోసిన్‌లో కలిపి రాత్రంతయు నానబెట్టాలి. నానబెట్టే ముందు తొక్కలు తీయాలి. దీనిని ఒక పాత్రలో నీరు తీసుకొని కషాయం అంతయు నీటిలోనికి వచ్చేటట్లు పిసకాలి. దీనిని 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవచ్చు. ఈ కషాయం చాలా రకాల తెగుళ్ళ నివారణలో పనిచేస్తుంది. వెల్లుల్లిలో అల్లెసిన్ అనే ఆల్కలాయిడ్ వలన శిలీంధ్రనాశనిగా పనిచేస్తుంది.

లాంటానా కెమెరా (అత్తా కోడలు), కషాయం :

ఈ చెట్టు మన ఇళ్ళ చుట్టూ ఎక్కడపడితే అక్కడ ఉంటుంది. దీనికి తెలుపు మరియు ఎరుపు పూలు పూస్తూంటాయి. ఇవి ముళ్ళు కూడా కలిగి ఉంటాయి. దీనిని ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కక్క పేరుతో పిలుస్తారు. వీటి ఆకుల కషాయం ఆల్టర్నేరియా ఆకుమచ్చ మరియు బోట్రైటిస్ తెగులు నియంత్రించుటలో బాగా పనిచేస్తుంది.

తులసి-తమలపాకు-పారిజాతం ఆకుల కషాయం

ఈ ఆకుల కషాయం వరిలో వచ్చు అన్ని రకాల తెగుళ్ళకు సాంప్రదాయంగా పశ్చిమబెంగాలు రాష్ట్రంలో రైతులు వాడేవారని విన్నీపియేరా తన పుస్తకం 'టెండింగ్ ద ఎర్త్'లో పేర్కొన్నారు.

దానిమ్మ తొక్కల కషాయం :

దానిమ్మ తొక్కలు ఒక కేజీ తీసుకొని బాగా రుబ్బి నానబెట్టాలి. వీటినుండి తీసిన కషాయం అగ్గితెలుగు నియంత్రించుటలో బాగా పనిచేస్తుందని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఇది అగ్గి తెగులు శిలీంధ్ర తంతువుల పెరుగుదలను నిలిపివేస్తుంది.

10శాతం తుమ్మ ఆకు కషాయం :

తుమ్మ ఆకుల కషాయం చాలా రకాల వ్యాధుల నియంత్రణలో ఉపయోగపడుతుంది. ఇది ముఖ్యముగా ఆకులపై వచ్చు వ్యాధుల నియంత్రణలో బాగా పనిచేస్తుంది.

10శాతం వావిలాకు కషాయం :

వావిలాకు మనకు విస్తారంగా దొరుకుతుంది. ఇది పురుగుల నియంత్రణలోనే కాకుండా తెగుళ్ళ నియంత్రణలో కూడా ఉపయోగపడుతుంది. 10 కిలోల వావిలాకు తీసుకొని బాగా ఉడకబెట్టి చల్లార్చి కాచి వడపోయాలి. దీనిలో కుంకుడు కాయ రసం కలుసుకొని 100 లీటర్ల నీటిలో కలుపుకొని ఒక ఎకరాకు వాడుకోవచ్చు. దీనివలన వరిలో వచ్చు మచ్చ తెగులు, చాలా రకాల తెగుళ్ళు, పూతలో వచ్చు బూజు తెగులు, గింజ నల్లబారడం లాంటి తెగుళ్ళు నియంత్రించబడతాయి.

మినుములో సమగ్ర సస్యరక్షణ

పురుగులు

చిత్తపురుగు:

ఇవి మొక్క లేత దశ (2-4 ఆకులు)లో ఆశించి ఆకులలోని పత్ర హరితాన్ని గీరి తింటూ మొక్కలకు నష్టం కలుగజేస్తాయి. ఒక్కోసారి ఈ పురుగు వల్ల నష్టం పంటకు తొలి దశలో చాలా ఎక్కువగా వుంటుంది.

నివారణ:


- ❖ చివరి దుక్కిలో ఎకరానికి 100 కిలోల వేపపిండి వేసి కలియదున్నాలి.
- ❖ విత్తనాలను బీజామృతం లేదా బీజరక్షతో విత్తన శుద్ధి చేసుకోవాలి.
- ❖ పురుగు ఉధృతిని బట్టి వేప కషాయం ఒకసారి పిచికారీ చేసుకోవాలి.

కాండపు ఈగ:

ఈ పురుగు క్రిమి దశ కాండంలో చేరి తినుట వలన మొక్క ఎండిపోతుంది. ఎక్కువగా తొలకరి పైరుపై ఆశిస్తుంది.

నివారణ:

- ❖ చివరి దుక్కిలో ఎకరానికి 100 కిలోల వేపపిండి వేసి కలియదున్నాలి.
- ❖ విత్తనాలను బీజామృతం లేదా బీజరక్షతో విత్తన శుద్ధి చేసుకోవాలి.
- ❖ పురుగు ఉధృతిని బట్టి వేప కషాయం ఒకసారి పిచికారీ చేసుకోవాలి.



త్రిప్సు (ఆకు ముడత పురుగు):

ఈ పురుగులు పైరు లేత దశలో వృద్ధి చెంది ఆకులలోని రసాన్ని పీల్చి, పంటకు 15-20 శాతం నష్టం కలుగజేస్తాయి. వీటి వలన ఆకు ముడత అనే వైరస్ వ్యాధి కూడా వ్యాపిస్తుంది.

నివారణ:

- ❖ ఎకరానికి 10 తెలుపు రంగు పూసిన జిగురు డబ్బాలను పొలంలో అమర్చాలి.
- ❖ పొలంలో, గట్లపైన వయ్యారిభామ, నానబాలు వంటి కలుపు మొక్కలు ఎప్పటికప్పుడు ఏరి నాశనం చేయాలి.
- ❖ ఒక శాతం వేపనూనె మందు ద్రావణాన్ని (లీటరు వేపనూనె + 100 గ్రాముల సబ్బు పొడి ద్రావణం + 100 లీటర్ల నీరు) పైరుపై సాయంత్రం వేళలో పంటపై పిచికారీ చేయాలి.

తెల్లదోమ:

ఇవి ఆకులలోని రసాన్ని పీల్చి పంటకు నష్టం కలిగిస్తాయి. ఎల్లోమోజాయిక్ అనే వైరస్ వ్యాధిని కూడా వ్యాపింపచేస్తాయి.

నివారణ:

- ❖ ఎకరానికి 10 పసుపు రంగు పూసిన జిగురు డబ్బాలను పొలంలో అమర్చాలి.
- ❖ పొలంలో కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు ఏరి నాశనం చేయాలి.
- ❖ ఒక శాతం వేపనూనె మందు ద్రావణాన్ని (లీటరు వేపనూనె + 100 గ్రాముల సబ్బు పొడి ద్రావణం + 100 లీటర్ల నీరు) పైరుపై సాయంత్రం వేళలో పిచికారీ చేయాలి.

మారూక మచ్చల పురుగు:

ఈ పురుగు పూత, పిందెదశలో ఆశించి ఎక్కువ నష్టం కలుగజేస్తుంది. పూత దశలో పూలను గూడుగా చేసి లోపలి పదార్థములను తింటుంది. కాయలు తయారగునప్పుడు



కాయలను దగ్గరకు జేర్చి, కాయలకు రంధ్రము చేసి లోపలి గింజలను తినడం వలన పంటకు ఎక్కువ నష్టం కలుగజేస్తుంది.

నివారణ:

- ❖ అగ్ని అస్త్రం 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పూత మరియు పిందె దశలో సాయంత్రం వేళలో పంటపై పిచికారీ చేయాలి. లేదా
- ❖ పచ్చిమిర్చి + వెల్లుల్లి ద్రావణం 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పంటపై పూత మరియు పిందె దశలో సాయంత్రం వేళలో పంటపై పిచికారీ చేయాలి.

సూచన: పై ద్రావణాలు ఉపయోగించినప్పుడు తప్పనిసరిగా ఐదవ రోజున పశువుల పేడ మూత్రం ద్రావణం లేదా జీవామృతం పంటపై పిచికారీ చేయడం వలన మంచి ఫలితాలు ఆశించవచ్చు.

పొగాకు లద్దె పురుగు:

ఈ పురుగులు ఆకులలోని పచ్చని పదార్థాన్ని గీరి తినటం వలన ఆకులు తెల్లగా కనిపిస్తాయి. ఇవి ఆకులకు రంధ్రాలు చేసి, ఆకులను పూర్తిగానూ, పువ్వులనూ, పిందెలనూ కూడా తింటాయి. ఈ పురుగులు రాత్రిపూట ఎక్కువగా తింటూ, పగలు మొక్కలు మొదళ్ళలోనూ, భూమి నెర్రెలలోనూ చేరతాయి.

నివారణ:

ఈ పురుగు నివారణకు ఈ క్రింది సమగ్ర సస్యరక్షణలను పాటించాలి.

- ❖ గ్రుడ్ల సముదాయమును పొలంలో ఎప్పటికప్పుడు గుర్తించి ఏరి నాశనం చేయాలి.
- ❖ జల్లెడగా మారి పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి నాశనం చేయాలి.
- ❖ ఎకరానికి 30,000 ట్రైకోగ్రామా బదనికలు ఒక వారం తేడాతో 2 పర్యాయములు వదలాలి.
- ❖ ఎకరానికి 5 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని గమనించాలి.
- ❖ ఎన్.పి.వి. 250 యల్.ఇ. ద్రావణాన్ని చలికాలంలో ఒక వారం తేడాతో రెండు సార్లు పంటపై పిచికారీ చేయాలి.
- ❖ 5 శాతం వేప కషాయం లేదా నీమాస్త్రం రెండు సార్లు వారం రోజుల వ్యవధిలో పంటపై పిచికారీ చేయాలి.
- ❖ ఎకరాకు 10 - 15 పక్షి స్థావరాలను ఏర్పాటు చేయాలి.
- ❖ పెద్ద లద్దె పురుగుల నివారణకు ఎరలను (5 కిలోల తవుడు + 500 గ్రాముల బెల్లం + 500 మి.లీ వేపనూనె కలిపి) తయారు చేసి సాయంత్రం పూట పొలంలో చల్లాలి.
- ❖ ఈ ఎర ఒక ఎకరాకు సరిపోతుంది.

తెగుళ్ళు

బూడిద తెగులు:

ఈ తెగులు, విత్తిన 45-50 రోజుల తరువాత గాలిలో తేమ ఎక్కువగా వున్నప్పుడు ముదురు ఆకులపై బూడిద రూపంలో చిన్న చిన్న మచ్చలుగా కనబడి, అవి క్రమేపీ పెద్దవై ఆకుకు రెండు వైపులా, ఇంకా కొమ్మలకు, కాయలకు వ్యాపిస్తుంది.

నివారణ:

- ❖ నీటిలో కరిగే గంధకం రెండు గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పంటపై పిచికారీ చేయాలి.
- ❖ పశువుల పేడ + మూత్రం + ఇంగువ ద్రావణం 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పంటపై పిచికారీ చేయాలి.

సర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు:

ఈ తెగులు సోకిన ఆకులపై గోధుమ రంగులో గుండ్రని చిన్న చిన్న మచ్చలు కనిపించి అనుకూల వాతావరణ పరిస్థితులలో ఈ మచ్చలు పెద్దవై ఆకులు ఎండిరాలిపోతాయి. దీని వలన కాయలలో గింజలు సరిగా నిండవు.

నివారణ:


ఆరు లీటర్లు బాగా పులిసిన పుల్లని మజ్జిగ ద్రావణం (5 - 7 రోజులు) వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.

కొరినోస్పోరా ఆకుమచ్చ తెగులు:

ఈ తెగులు సోకిన ఆకులపై చిన్న చిన్న గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడి అనుకూల వాతావరణ పరిస్థితులలో పెద్ద మచ్చలు వలయాకారంగా ఏర్పడి ఆకులు ఎండి రాలిపోతాయి.

నివారణ:

- 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందును 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.
- ఆరు లీటర్లు బాగా పులిసిన పుల్లని మజ్జిగ ద్రావణం (5 - 7 రోజులు) వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.



ఎండు తెగులు (విల్ట్):

ఈ తెగులు ఆశించిన మొక్కలు వడలి, ఎండిపోయి, పంటకు అధిక నష్టం కలుగుతుంది. ఈ తెగులు భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వ్యాపిస్తుంది. అందువల్ల పైరుపై మందులను పిచికారీ చేయడం వలన మంచి ఫలితాలు రావు. మినుములో బుట్ట మినుము, ఎల్.బి.జి-402, ఎల్.బి.జి-611, ఎల్.బి.జి-22, ఎల్.బి.జి-648 రకాలకు ఈ తెగులును తట్టుకునే శక్తి కొంత వరకు వుంది. ఈ తెగులు ఎక్కువగా ఉన్న భూములలో పంట మార్పిడి చేయటం మంచిది. 2 కిలోల ట్రైకోడెర్మా విరిడీని 25 కిలోల మాగిన పశువుల ఎరువుతో కలిపి చివరి దుక్కిలో పొలం అంతా చల్లుకొని కలియదున్నాలి.

పక్షికన్ను తెగులు (యాంత్రాక్నోజ్) :

ఈ తెగులు సోకిన ఆకులపై లేత పసుపు రంగు అంచులతో కూడిన చిన్న చిన్న గోధుమ రంగు గల మచ్చలు కనిపిస్తాయి.

నివారణ:


- ఈ తెగులు నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ అనే మందును లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పైరుపై పిచికారీ చేయాలి.
- ఆరు లీటర్లు బాగా పులిసిన పుల్లని మజ్జిగ ద్రావణం (5 - 7 రోజులు) వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పంటపై పిచికారీ చేయాలి.
- పశువుల పేడ + మూత్రం + ఇంగువ ద్రావణం 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పంటపై పిచికారీ చేయాలి.

కుంకుమ తెగులు:

పైరు పూత దశలో ఈ తెగులు లక్షణాలు కనిపిస్తాయి. ఆకుల ఉపరితలము పైన లేత పసుపు వర్ణము గల గుండ్రని చిన్నమచ్చలు ఉంటాయి. పిమ్మట కుంభాకృతితో కూడిన గుండ్రని మచ్చలు కుంకుమ/ తుప్పు రంగును పోలి ఉంటాయి.

నివారణ:

- ఆరు లీటర్లు బాగా పులిసిన పుల్లని మజ్జిగ ద్రావణం (5 - 7 రోజులు) వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.



- ❖ పశువుల పేడ + మూత్రం + ఇంగువ ద్రావణం 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పంటపై పిచికారీ చేయాలి.
- ❖ తెగులు తీవ్రత ఎక్కువగా ఉన్న ఎడల శొంఠిపాల కషాయం ఒకసారి పిచికారీ చేయాలి.

సీతాఫలం తెగులు (లీఫ్ క్రింకిల్) :

ఇది వైరస్ జాతి తెగులు. ఈ తెగులు పేనుబంక ద్వారా వ్యాపిస్తుంది. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు ముడతలుగా ఏర్పడి మందంగా పెద్దవిగా పెరుగుతాయి. మొక్కలు పూత పూయక వెర్రితలలు వేస్తాయి.

నివారణ:

- ❖ ఈ తెగులు సోకిన మొక్కలను పీకి తగుల బెట్టడం ద్వారా పైరులోని ఇతర మొక్కలకు వ్యాపించకుండా అరికట్టవచ్చు.
- ❖ తెగులు సోకని మొక్కల నుండి విత్తనం తీసుకోవాలి.
- ❖ ఈ తెగులును వ్యాపింప చేసే పేనుబంక నివారణకు 5 శాతం వేప కషాయం 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పంటపై సాయంత్రం వేళలో పిచికారీ చేయాలి.

ఎల్లో మొజాయిక్ తెగులు :

ఇది వైరస్ జాతి తెగులు. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు, కాయల మీద పసుపుపచ్చ పొడలు ఏర్పడతాయి. ఆకులపైన మొజాయిక్ (చిన్న చిన్న చుక్కల వంటి డిజైన్) వంటి మచ్చలు ఏర్పడి తెగులు తీవ్రమైన ఎడల మొక్కలు క్రమేణా చనిపోతాయి.

నివారణ:

- ❖ ఈ తెగులు సోకిన మొక్కలను పీకి తగుల బెట్టడం ద్వారా పైరులోని ఇతర మొక్కలకు వ్యాపించకుండా అరికట్టవచ్చు.
- ❖ తెగులు సోకని మొక్కల నుండి విత్తనం తీసుకోవాలి.
- ❖ ఈ తెగులును వ్యాపింప చేసే పేనుబంక నివారణకు 5 శాతం వేప కషాయం 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పంటపై సాయంత్రం వేళలో పిచికారీ చేయాలి.
- ❖ 5 లీటర్ల పచ్చి పాలను 100 లీటర్ల నీటిలో కలిపి పంటపై వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయటం వలన తెగులు వ్యాప్తి కొంత వరకు నివారించబడుతుంది.

బంగారు తీగ (కస్కుటా):

ఈ తీగ పైరుపై కనిపించిన వెంటనే తీగ వ్యాపించిన మొక్కలతో పాటు పీకి కాల్చి వేయాలి. అశ్రద్ధ చేసినచో ఈ తీగ పైరంతా పాకి విత్తనాల ద్వారా ప్రతియేటా చేనులో కనిపించి పైరును నష్టపరుస్తుంది. ఇటీవల కాలంలో బంగారు తీగ సమస్య వరి మాగాణులలో మినుము సాగు చేయు ప్రాంతాలలో ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.

సుస్థిర సేద్యంతోనే సురక్షిత ఆహారం ప్రచార కార్యక్రమంలో మనం నగరాలలో ఏం చేయగలం.

- ❖ కార్యాలయాల్లో, స్కూల్స్‌లో, కళాశాలల్లో మీటింగులు ఏర్పాటు చేయవచ్చు. వివిధ చోట్ల పోస్టర్లు, స్టిక్కర్లు అంటించవచ్చు. వీడియోలు ప్రదర్శించవచ్చు.
- ❖ గ్రామాలకు వెళ్ళి రైతులలో సేంద్రియ వ్యవసాయ అవసరాన్ని గురించి విస్తృత ప్రచారం చేయవచ్చు. సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించవచ్చు. నగరంలో సేంద్రియ ఉత్పత్తులతో మేళాలు నిర్వహించవచ్చు.
- ❖ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులకు అవసరమైన మద్ధతు అందించాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేయవచ్చు.
- ❖ 'ఇంటి పంట'ను పండించుకోవచ్చు. దీని వల్ల ఆరోగ్యకరమైన కూరగాయలు, పండ్లు అందుతాయి. వ్యవసాయంలో కష్టనష్టాలు అర్ధమవుతాయి.

[illegible]

[illegible]

[illegible] (040) 2701 7735 [illegible]

[illegible] 9032730503 [illegible]

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో 'భూమి' ప్రశ్న

చరిత్ర, వర్తమానం, అవకాశాల చర్చ

సామాజిక, రాజకీయ, ఆర్థిక ఆధిపత్య సాధనలో ఒక ముఖ్య వనరుగా భూమి పాత్ర ఇప్పటికీ పెరిగిందే కానీ తగ్గలేదు. ఇది ప్రపంచవ్యాప్త అనుభవమే. మన దేశంలోనూ, ముఖ్యంగా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనూ భూ సంబంధాలు, భూ సంస్కరణలకు సంబంధించి గత అనుభవాలు, ప్రస్తుత పరిణామాలను పరిశీలిస్తే ఈ విషయం మరింత స్పష్టమవుతుంది. ప్రస్తుతం భూమికి సంబంధించి భూ సేకరణ చట్టం, భూ సమీకరణ, ప్రభుత్వ భూముల అమ్మకం, క్రమబద్దీకరణ, పరిశ్రమలు, మౌలిక వసతుల పేరిట లక్షల ఎకరాల వ్యవసాయ భూముల కేటాయింపు, విలువైన స్థిరాస్థిగా మార్చడం ముఖ్య చర్చనీయాంశాలుగా మారాయి. 'భూ సంస్కరణలు', భూ పంపిణీ చెల్లుబాటుకానివిగా మారి, 'భూ చట్టాల' సంస్కరణలు మాత్రం జరుగుతున్నాయి. పెట్టుబడుల సమీకరణకు, 'అభివృద్ధికి', ఉపాధి కల్పనకు భూ సేకరణ చట్టాలు, వాటిలో మార్పులు, భూ కేటాయింపులు అవసరమని ఒక వైపు, ఇవి భూ దోపిడీ అని మరొక వైపు వాదోపవాదాలు నడుస్తున్నాయి.

దాదాపు అన్ని ప్రధాన పక్షాల ఆర్థిక, ఇంకా చెప్పాలంటే రాజకీయ విధానాల్లో మౌలికంగా పెద్ద తేడా లేకపోవడంతో నేటి రాజకీయ (పార్టీల) చర్చలు తప్పుదారి పట్టించేవిగా వున్నాయి. సమస్య లోతుల్లోకి పోకుండా పై పైన అంశాలు, తక్షణ అవసరాల చుట్టూనే చర్చ తిరగడంతో సమస్యకు సమూలమైన, విప్లవాత్మకమైన పరిష్కార దిశగా ప్రజలను కదిలించలేని పరిస్థితి వుంది. భారత దేశంలో భూమి సమస్యను బ్రిటీష్ ప్రభుత్వం కానీ, ఆ తరువాత వచ్చిన స్వతంత్ర(?) భారత ప్రభుత్వాలు కానీ పూర్తిగా పరిష్కరించలేకపోయాయి. పై పెచ్చు ఆయా కాలాల్లోని పాలక వర్గాల, కులాల ప్రయోజనాల పొరలు భూమికి చుట్టుకుంటూ వెళ్ళి సమస్యను మరింత సంక్లిష్టం చేశాయి.

సమస్య లోతుల్లోకి, పరిష్కారం దిశగా వెళ్లాలంటే ఆ పొరలను ఒక్కక్కటిగా తొలగించి చూడాల్సిన అవసరం వుంది. అలాగే భవిష్యత్ రాజకీయ-ఆర్థిక వ్యవస్థను అధిక సంఖ్యలో గల సామాన్య జనం, ముఖ్యంగా ఆదివాసీ, దళిత, బహుజనులు, మహిళలు వారి ప్రయోజనాలకనుగుణంగా ప్రభావితం చేయాలనుకుంటే భూమికి సంబంధించి ఎటువంటి వైఖరి, కార్యాచరణ అవసరమో కూడా వెతుకులాడాల్సిన అవసరం వుంది. ఆ దిశగా ఆలోచనలను ప్రేరేపించడానికి, కార్యాచరణ అవకాశాలను చర్చకు పెట్టడానికి చేసిన ప్రయత్నమే ఈ వ్యాసం.

1. భూమి సమస్య విస్తృతి:

భూమి సమస్య విస్తృతి అనంతం. తాత్విక స్థాయి నుండి కనీస భౌతిక అవసరాల వరకు ఎక్కడనుంచైనా చర్చ మొదలుపెట్టవచ్చు. అసలు ఈ భూమి ఎవరిది? ఈ భూమి మీద జన్మించే ప్రతి మనిషికి (జంతుజాలం వాటా మినహాయించి) ఈ భూమిలో తన అవసరాలకు తగినంత మేరకు హక్కు ఎందుకు వుండదు? మానవుడిగా ప్రతి వ్యక్తికి భూమి పై ఉండాల్సిన హక్కుకి ఏ దేశంలో, ఏ కాలంలో, ఏ కుటుంబంలో, కులంలో, పురుషుడిగానా, మహిళగానా పుట్టావన్నదానికి ఎందుకు సంబంధం వుండాలి? ప్రజాస్వామిక ప్రభుత్వాలకు అటువంటి వివక్ష లేకుండా చూడాల్సిన బాధ్యత వుండదా? దేశాభివృద్ధి, దేశ ప్రజల మధ్య అసమానతల తొలగింపులో భూమి పాత్ర ఏమిటి? ప్రభుత్వాల బాధ్యత కేవలం ప్రస్తుతం ఉన్న పౌరుల పరిమిత హక్కులు కాపాడటం వరకేనా లేక భవిష్యత్ తరాల మానవ హక్కులు కాపాడవలసిన బాధ్యత

కూడా వుందా? కొంత అసంబద్ధంగా అనిపించినా ఇటువంటి మౌలిక ప్రశ్నలు కూడా వేసుకోవాల్సిన అవసరం ఉంది.

మరి కొంచెం కింద స్థాయికి వచ్చి ఇప్పటి వరకు జరిగిన చరిత్రను అర్థం చేసుకోవాలనుకుంటే మరిన్ని ప్రశ్నలు మనముందుంటాయి. ఎటువంటి భూమి ఎవరి చేతుల్లో ఏ కాలంలో ఎంతెంత ఎలా ఉండింది, ఎవరికి ఏ కారణాల చేత భూమి అందుబాటులో లేదు, ఎవరికి చెందిన భూమి చట్టాలకు చిక్కకుండా తరాలబడి కాపాడబడింది, ఎవరికి చెందిన భూమి చట్టాలను తుంగలో తొక్కి మరీ అన్యాక్రాంతం చేయబడింది, ఎవరి భూమి ఏ కాలాల్లో ఏ రూపం, ఎంత విలువ సంతరించుకుంది, ఏ వినియోగంలోకి తేబడింది, ఎవరికి స్థిరాస్తిగా మారి వందల రెట్ల విలువ పెరిగింది, ఎవరికి కనీస జీవనోపాధి వనరుగా కూడా అసరా ఇవ్వలేక పోయింది, ఎవరు నయా జమీందారులగా తయారయ్యారు, ఈ ప్రక్రియలన్నీ ఏ వర్గాల, కులాల, ప్రాంతాల రాజకీయ నేతృత్వంలో, ఏ కుల, వర్గ, లింగ వివక్ష కారణంగా ఎప్పుడెప్పుడు ఎలా జరిగాయి? వంటి ప్రశ్నలకు మన తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకూ సంబంధించి జవాబు చెప్పుకోగలిగితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలోనూ ఇప్పటివరకూ వున్న రాజకీయ - ఆర్థిక ముఖచిత్రం, అందులో భూమి పాత్ర స్పష్టమవుతుంది.

ప్రజలు పౌరులకన్నా ముందు మానవులు. కాబట్టి ఈ భూమి మీద జన్మించిన ప్రతి మనిషికి మానవ హక్కులు ఉంటాయి. అయితే వివిధ రూపాలలో ఏర్పడే ప్రభుత్వాలు వాటికి పరిమితి విధించి పౌర హక్కులు కల్పిస్తాయి. వాటిని కాపాడటానికి వ్యవస్థలు ఏర్పరచు కుంటాయి. అయితే ఆ వ్యవస్థలు కూడా ఎవరి హక్కులు, ఎంత వరకు కాపాడతాయి అనేది మనకు తెలిసిన విషయమే. పురుషులందు పుణ్యపురుషులు వేరయా అన్నట్లు మన నిచ్చెన మెట్ల సమాజంలో పౌరులందరూ సమానులు కారు. మహిళలది అయితే అన్ని మెట్లలోనూ రెండవ స్థానమే. ఆయా దేశ, కాలాల్లో ఉండే అధిపత్య, అధికార వర్గాలు తమ హక్కులను కాపాడుకుంటూ ఇతరుల హక్కులను కాలరాస్తుంటాయి అనేది సామాన్య జ్ఞానమే. భూమి హక్కులు కూడా దీనికి మినహాయింపు కాదు. ప్రస్తుత భూ సమస్యను సమగ్రంగా అర్థం చేసుకోవాలంటే ఈ భూ చట్టాలు, ఆర్డినెన్సులు, కేటాయింపుల ప్రస్తుత ప్రభావాల వెనుక వాటి చారిత్రక, తాత్విక నేపథ్యం లోతుగా పరిశీలించాల్సి వుంది. ఇప్పటి వరకూ ఉన్న అనుభవాలను బట్టి చూస్తే ఇటువంటి చట్టాలు, ప్రభుత్వ విధానాలు సమాజంలోని వివిధ వర్గాలకు అసమంగా లాభ నష్టాలు కలిగించాయి. అయితే ఏ వర్గాలకు లాభం, ఏ వర్గాలకు నష్టం కలిగించాయి, ఏ వర్గాల ప్రజల నుండి ఏ ఏ కాలాల్లో ఇటువంటి చట్టాలకు వ్యతిరేకత, సమర్థన వస్తుంది వంటి అంశాలను కూడా పరిశీలించాలి.

2. భూ సంస్కరణలు - అమలు స్థితి:

భూ సంస్కరణలు అంటే పేదవారికి ముఖ్యంగా గ్రామీణ సమాజంలో అట్టడుగున వున్న భూమి లేని వ్యవసాయ కార్మికులకు అనుకూలంగా భూ సంబంధాలను మార్చడమనేది సాధారణ అవగాహన. దానిని తలకిందులు చేసి సమాజంలోని సంపన్నులు, అందరికంటే పై మెట్టులో వున్న వర్గాలకు అనుకూలంగా భూ సంబంధాలను మార్చడమే 'అభివృద్ధి' అని నేటి రాజకీయ నాయకత్వం దబాయిస్తూ పాత భూ సంస్కరణలకు వ్యతిరేక దిశలో అమలు చేస్తున్నది. దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చూడటం, సమిష్టి సౌభాగ్యం కోసం దేశంలోని భౌతిక సంపదల సక్రమ వంపిణీ జరిగేలా చూడటం వంటి సూత్రాలను అవలంభించాల్సిన బాధ్యత రాజ్యానికి వుందని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 37 స్పష్టం చేస్తుంది. ఈ అదేశిక సూత్రానికి అనుగుణంగానే 1950-70 దశకాలలో అనేక లొసుగులతోనైనా పాత తరం భూ సంస్కరణల చట్టాలు రూపొందాయి. అయితే ఆయా చట్టాల అమలులో అడుగడుగునా న్యాయస్థానాల అడ్డంకులు, అమలు చేయవలసిన అధికారుల తీవ్ర అలసత్వం, రాజకీయనాయకుల చిత్తశుద్ధి లోపం మనం స్పష్టంగా చూశాం. ఈ చట్టాల అమలులో వైరుధ్యం ఏమిటంటే ఎవరైతే ఆ చట్టాల అమలు వల్ల నష్టపోతారో లేదా భూములు కోల్పోతారో వారే అమలు పరిచే బాధ్యతలలో ఎక్కువగా (శాసన, కార్యవర్గ, న్యాయ వ్యవస్థల్లో) వుండటం. ఆ కారణం చేతనే మన దేశంలో భూ

సంస్కరణల అమలు పూర్తి కాలేదు. దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం వ్యవసాయానుకూల భూమిలో 5 శాతం కూడా భూ సంస్కరణల చట్టాల ద్వారా భూమి లేని వారికి బదిలీ కాలేదు.

అదే అధికార వ్యవస్థ, రాజకీయ నాయకులు పై సూత్రాలకు వ్యతిరేక ప్రభావాలు చూపే భూసేకరణ, సమీకరణ చట్టాలు, సెజ్‌లు, పారిశ్రామిక కారిడార్ల అమలుకు మాత్రం అత్యుత్సాహంతో పని చేయడం మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం. న్యాయస్థానాలు కూడా ఎవరైనా పీడిత ప్రజల, రైతుల హక్కుల కోసం అంటూ వాటిని ఆశ్రయిస్తే వారిని 'అభివృద్ధి' నిరోధకులుగా పేర్కొంటూ, అవధులు లేని కబళించే అభివృద్ధికి అడ్డంకులు తొలగించే పని చేస్తున్నాయి. గతంలో జమీందారుల, దొరల భూముల స్వాధీన (అది కూడా నష్టపరిహారం ఇచ్చి మరీ) సమయంలో పరమ పవిత్రంగా కనిపించిన ఆస్తి హక్కు ఇప్పుడు పేదల, సామాన్యుల భూముల విషయానికి వచ్చేసరికి 'ప్రజాప్రయోజనం' బరువుకు తూగలేనిదయ్యింది. ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల సాధన, సంపద సృష్టి కోసమే ఈ భూ సేకరణ, అభివృద్ధి అనీ, మొత్తంగా ఇందులో ప్రజా ప్రయోజనం, ముఖ్యంగా రైతు కుటుంబాల ప్రయోజనమే ఇమిడి ఉందనీ దాదాపు అన్ని ప్రభుత్వాలూ ఊదరగొడుతున్నాయి. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ తన మనస్సులోని మాట కూడా అదే అని ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలకు స్పష్టం చేశారు. అసలు విషయమేమంటే ఈ చట్టాల వల్ల అధికార వర్గాలు, సంపన్నులు లాభపడతారు కనుక ఈ చట్టాల అమలుకు అన్ని అడ్డంకులు తొలగించాలనుకుంటున్నారు. ఇవే అధికార వర్గాలు భూ సంస్కరణల చట్టాలు సరిగ్గా అమలుకాలేదు కాబట్టి వాటిలో లోపాలు తొలగించాలని ఎప్పుడూ అనుకోలేదు. పై పెచ్చు ఆ చట్టాలను నిర్వీర్యం చేయడానికి వీలైనన్ని కంతలు పెట్టారు.

అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూ సంస్కరణలు, భూపంపిణీ చట్టాలు, సంబంధిత ఇతర విధానాల ఆసరాగా 2014 సంవత్సరం వరకు సుమారు 42 లక్షల పై చిలుకు భూమిలేని కుటుంబాలకు దాదాపు 75 లక్షల ఎకరాల వ్యవసాయ భూమిని అందించినట్టు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. అది కూడా చివరిగా పంచిన 5-10 లక్షల ఎకరాల భూమి తప్ప మిగతా అంతా ఎక్కువ శాతం పురుషుల పేరు మీదే. మొత్తంగా భూమిలేని కుటుంబానికి పంచిన భూమి సగటు విస్తీర్ణం రెండెకరాల కన్నా తక్కువే. 1952-53 లో హైదరాబాద్ ఎకనామిక్ అసోసియేషన్ తన గ్రామస్థాయి అధ్యయనాల కార్యక్రమంలో భాగంగా అప్పటి మహబూబాబాద్ తాలూకాలోని ఈదుల పూసపల్లి గ్రామంలో అధ్యయనం చేసి వ్యవసాయం ఒక కుటుంబానికి గిట్టుబాటు కావాలంటే అప్పటి భూముల ఉత్పాదకత స్థాయిని బట్టి కనీసం కుటుంబానికి 100 ఎకరాలు ఉండాలని, గరిష్ట పరిమితిని 500 ఎకరాల వరకు పెంచవచ్చని పేర్కొంది. ఎక్కడ 500 ఎకరాలు, ఎక్కడ 2 ఎకరాలు ? భూములు అధికంగా ఉన్న వారి దగ్గర నుండి తీసుకునేటప్పుడు అత్యంత ఉదారంగా ఉండే ప్రభుత్వాలు, మేధావులు భూమిలేని పేదలకు, స్వయంగా వ్యవసాయం చేసే వారి దగ్గరకు వచ్చేసరికి మాత్రం 1-2 ఎకరాలైనా సరిపోతాయనే ద్వంద్వ ధోరణిని ప్రదర్శిస్తారనడానికి ఇదే ఉదాహరణ. అయితే ఇందులో కూడా ఆధిపత్యాన్ని నిలిపి వుంచే ప్రక్రియ ఉంది. చాలీచాలని భూమి ఇవ్వడంతో దళిత, వెనుకబడిన వర్గాల కుటుంబాలు ఉన్న ఊరు వదిలి వెళ్లకుండా, అనివార్యంగా పెద్దరైతుల భూముల్లో కూలికి వెళ్లక తప్పని పరిస్థితి. దాంతో భూస్వాములకు, పెద్దరైతులకు నిరంతరాయంగా, చవకగా కూలి చేయడానికి కొన్ని దశాబ్దాల పాటు మనుషులు లభించారు.

కౌలుదార్లకు యాజమాన్య హక్కులు కల్పించడం, ఇనాం భూములను సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వడం, సీలింగ్ పరిమితి దాటిన భూములు, భూదాన భూముల పంపిణీ, ప్రభుత్వ భూముల అసైన్‌మెంట్ ద్వారా పైన పేర్కొన్న 75 లక్షల ఎకరాల భూమిని పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అయితే వీటిలో అతి తక్కువ భూ బదిలీ జరిగింది సీలింగ్ మిగులు భూములు, భూదాన భూముల విషయంలోనే (మొత్తం పంపిణీ జరిగిన భూమిలో 10 శాతం కన్నా తక్కువ). అంటే పరిమితి కన్నా ఎక్కువ భూమి కలిగిన వారి నుండి పేదలకు పెద్దగా భూ బదలాయింపు జరగలేదు. అది నిర్బంధంగా చట్టం ద్వారా జరగాల్సిన సీలింగ్ మిగులు భూముల పంపిణీ రూపంలోకానీ లేదా భూస్వాములు

ఉమ్మడి రాష్ట్రంలో భూసంస్కరణలు/భూ పంపిణీ వివరాలు

క్ర.	కేటగిరీ / చట్టం	కుటుంబాల సంఖ్య (లక్షల్లో)	ఎకరాలు (లక్షల్లో)
1	కౌలుదార్లకు యాజమాన్య హక్కులు	1.07	6.00
2.	ఇనాం భూముల సాగుదార్లకు పట్టా హక్కులు	4.98	10.56
3.	సీలింగ్ భూముల పంపిణీ	5.30	5.93
4.	భూదాన భూముల పంపిణీ	0.42	1.12
5.	ప్రభుత్వ భూముల అసైన్‌మెంట్ (1969నుంచి)	30.25	51.42
	మొత్తం	**42.02**	**75.03**

'పెద్ద మనస్సు'తో స్వచ్ఛందంగా ఇవ్వగలిగిన భూదానం రూపకంగా కానీ జరగలేదు. అంటే అస్తి అంతరం, అసమానత పెద్దగా తగ్గలేదు. సీలింగ్ చట్టానికి దొరకకుండా భూస్వాములు, ఎక్కువ భూములున్న పెద్ద రైతులు ఎన్ని రకాల విన్యాసాలు చేశారో, ఎంత అనైతికతకు పాల్పడ్డారో మనకు తెలిసిందే. కాబట్టి ఇప్పుడే కొత్తగా విలువలు దిగజారిపోయాయని గుండెలు బాదుకోవాల్సిన అవసరం లేదు.

భూమిలేని పేద కుటుంబాలకు ప్రభుత్వ భూమి పంపిణీ చేయడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమస్థానంలో ఉండింది. అయితే దళితులకు, ఆదివాసీలకు, ఇతర పేదలకు పంచిన ప్రభుత్వ భూములు సగానికి పైగా చట్టవిరుద్ధంగా అన్యాక్రాంతమయ్యాయని ప్రభుత్వ కమిటీలే చెప్పాయి. ఆ మిగతా సగాన్ని కూడా ప్రజా ప్రయోజనం, పరిశ్రమలు, అభివృద్ధి పేరిట లేదా వారికి అమ్ముకునే హక్కు కల్పించడం పేరిట అన్యాక్రాంతం చేసే పనిలో ప్రభుత్వాలు ఉన్నాయి. మొత్తంగా పేదలను భూములకు దూరం చేయటానికి ఏ మార్గం దొరికితే ఆ మార్గాన్ని దాదాపు అన్ని ప్రభుత్వాలూ అనుసరించాయి. వారికి రక్షణ కల్పించే చట్టాలు అమలు చేయకుండా నిర్వీర్యం చేయటం దగ్గరనుండి వారి హక్కులను హరించే చట్టాలు అత్యంత ప్రభావవంతంగా అమలు చేయటందాకా ఈ ప్రక్రియ ఇప్పటికీ కొనసాగుతున్నది. 'పెద్దల' విషయంలో ఈ ప్రక్రియ పూర్తి వ్యతిరేక దశలో ఉండింది. పేదలకు అనుకూలమైన భూ సంస్కరణలు ఎందుకు సక్రమంగా అమలు కాలేదు, ఇప్పుడు వారి ప్రయోజనాలకు వ్యతిరేకమైన భూమి అన్యాక్రాంతం అప్రతిహతంగా ఎందుకు జరుగుతుంది అనే ప్రశ్నలకు సమాధానం మన రాష్ట్ర, దేశ పాలక వర్గాల వర్గ, కుల నేపథ్యంలోనూ, మన ప్రభుత్వాలు గత రెండు-మూడు దశాబ్దాలలో ఎంచుకున్న ఆర్థిక విధానాల మూలాల్లోనూ వుంది.

3. భూ సమస్య పరిష్కారానికి మలి దశ ప్రయత్నం-కోనేరు రంగారావు కమిటీ:

2004 నాటికి గ్రామీణ ప్రాంతంలో, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో తలెత్తిన తీవ్ర సంక్షోభం, దుర్భర పరిస్థితులు చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వ పతనానికి కారణమయ్యాయి. ఆ సందర్భంలో అధికారంలోకి వచ్చిన రాజశేఖరరెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయరంగం, భూమి సమస్యకు సంబంధించి ఏదో ఒకటి చేయకుండా వుండలేని పరిస్థితిలో వుండింది. రాష్ట్రంలోని కమ్యూనిష్టు పార్టీల డిమాండ్ మేరకు, అలాగే మావోయిస్టులతో చర్చల కారణంగా పేదలకు భూములను అందుబాటులోకి తీసుకురావటానికి గల అవకాశాలను అధ్యయనం చేసి సూచనలు ఇచ్చేందుకు 2004 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం, పురపాలక శాఖా మంత్రి కోనేరు రంగారావు అధ్యక్షతన ఒక కమిటీని వేసింది. ఈ కమిటీ 2006 సంవత్సరంలో ఇచ్చిన నివేదికలో వివిధ రకాల భూమి సమస్యలకు గాను 104 సిఫారసులను ప్రభుత్వం ముందుంచింది. ప్రభుత్వం అందులో 90 సిఫారసులను ఆమోదించి, పన్నెండింటిని తిరస్కరించింది. మిగతా

రెండింటిపై నిర్ణయాన్ని వాయిదా వేసింది. ఆమోదించిన సిఫార్సుల్లో చాలా వాటికి ప్రభుత్వం అమలు ఉత్తర్వులు జారీచేసి చేతులు దులుపుకుంది. క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరు అత్యంత దయనీయంగా ఉంది. ప్రభుత్వ భూముల పంపిణీ, సీలింగ్ పరిమితి చట్టం అమలు మొదలుకుని ఆదివాసీ భూముల, అసైన్‌మెంట్ భూముల పరిరక్షణ, భూ వివాదాల పరిష్కారం వరకు ఏ సమస్యనూ ఇప్పటివరకు ప్రభుత్వాలు మెరుగుపరచలేకపోయాయి.

మొత్తంగా ఈ కమిటీ ద్వారా విస్తృత పరిధి గల భూ సంస్కరణలను కేవలం భూమి లేని పేదలకు ఒక ఎకరా భూ పంపిణీ స్థాయికి ప్రభుత్వం కుదించింది. వ్యవసాయ భూములు అతి పెద్ద కమతాలుగా కేంద్రీకృతం కాకుండా చూడటం, వ్యవసాయం చేయని వారి చేతుల్లోకి వ్యవసాయభూములు బదిలీ కాకుండా చూడడం, సగటు వ్యవసాయ కమతాల పరిమాణం పెరిగేలా చూడడం, వాస్తవంగా సాగు చేసే వారికి తగినంత భూమి చవకగా అందుబాటులోకి వచ్చేలా చూడటం వంటి అంశాలను ఈ కమిటీ పూర్తిగా విస్మరించింది. మొత్తంగా ప్రభుత్వాలు ఈ కమిటీని భూ సంస్కరణలకు కట్టుబడినట్టు కనిపించడానికి, ఏదో చేస్తున్నట్లు నటించడానికి, కమిటీ, సూచనల ఆమోదం, అమలు పేరుతో పది సంవత్సరాలు తాత్సారం చేసి సమస్యను నీరుగార్చడానికి, చర్చను పక్కదోవ పట్టించడానికి ఉపయోగించుకున్నాయి. ప్రస్తుత ప్రభుత్వాలైతే అసలా కమిటీ ఒకటి వుండిందనీ, ఆ సూచనలను ఆమలు చేయవలసిన బాధ్యత తమపై వుందన్న విషయాన్ని కూడా మర్చిపోయాయి లేదా మర్చిపోయినట్లు నటిస్తున్నాయి. మారిన రాజకీయ నేపథ్యం కూడా దీనికి కారణం.

2014 ఎన్నికల నాటికి రెండు రాష్ట్రాల ఏర్పాటు, అభివృద్ధి, ఉపాధి, రాజధాని నిర్మాణం, తెలంగాణ పునర్నిర్మాణం వంటివి ముఖ్యాంశాలుగా మారాయి. దాంతో వ్యవసాయం, భూమి హక్కులు, పేదలకనుకూల భూ సంస్కరణలు వెనుకబాట పట్టాయి. రెండు రాష్ట్రాల రాజకీయ నాయకత్వం ప్రజలను 'అభివృద్ధి' మత్తులోకి దించాయి. ఆ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున భూములు అవసరమని, ఆ భూములు కూడా పేదలవే కావాలని, వారు ఆ భూములను త్యాగం చేస్తేనే వారి పిల్లలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి అని నమ్మించడానికి ప్రయత్నం చేస్తున్నాయి. ప్రస్తుత ప్రభుత్వాల దృష్టిలో భూ సంస్కరణలంటే అత్యంత వేగంగా, అత్యంత చవకగా పేదల భూములను సేకరించి వ్యవసాయేతర అవసరాలకు మళ్లించడం, పెద్ద కంపెనీలకు చవకగా కట్టబెట్టి వారికి వేల కోట్లలో బ్యాంకుల నుండి రుణ సదుపాయం కల్పించడం, వాటి షేర్ల విలువ పెరిగేలా చూడటమే. ఈ నవతరం భూ సంస్కరణల అమలుకు ఏ పోరాటాలూ చేయనవసరం లేదు. ప్రభుత్వాలు ఉరుకులు పరుగులతో ఈ సంస్కరణలు అమలు చేయడం, అన్ని అడ్డంకులను, ప్రజా పోరాటాలను అత్యంత పాశవికంగా, అప్రజాస్వామికంగా అణచివేయటంతో పాటు ప్రజల పట్ల కుట్రపూరితంగా వ్యవహరించడం చేస్తున్నాయి. (తరువాయి భాగం వచ్చే సంచికలో)

పంటకు మేలు చేసే పక్షులు

వివిధ దశలలో పంటలను నష్టపరిచే పురుగులను పక్షులు తిని రైతులకు మేలు చేస్తాయి.

తెల్ల కొంగలు, మంగలి పిట్ట, గోరింక, పాలపిట్ట, చిన్న పసిరిక, మాల కాకి, కిరీటం పిట్ట, మరియు పసరిక పిట్ట పొలం దున్ను సమయంలో భూమి నుండి బయటకు వచ్చిన పురుగులను ఏరుకొని తినుట వలన పురుగుల ఉధృతి తగ్గుతుంది. 46 జాతుల పక్షులు పంటలను ఆశించు పురుగులను అరికట్టుటకు తోడ్పడతాయి. పత్తి, కంది పంటలను నాశనము చేయు శనగపచ్చ పురుగు మరియు పొగాకు లద్దె పురుగులను 40 నుంచి 60 శాతం వరకు తిని పంటలను కాపాడతాయి. వేరుశనగను ఆశించే వేరు పురుగులను తెల్ల కొంగలు ఎంతో సమర్థవంతంగా అరికడతాయి. ఒక కొంగ 20 నిమిషాలలో 50 పురుగులను తింటుంది.

- వేరు పురుగు ఎక్కువగా వున్న ప్రాంతాలలో ఒకటి కంటే ఎక్కువసార్లు, పొలమును దున్నుట వలన ఎక్కువగా పురుగులు బైటకు వచ్చి పక్షుల బారిన పడతాయి.
- వివిధ పంటలలో 46 ప్రజాతులు మిత్ర లేక మేలు చేయు పక్షులుగా గుర్తించబడినవి. అందులో అన్ని పక్షులు హానికారక కీటకములను తినేవిగానూ, అందులో ఆరు వరకు పంటలకు హాని చేసే ఎలుకలను తినే వాటిగానూ నిర్ధారించారు.
- ఎక్కడైతే చీమచింత చెట్లు పండుదశలో వుంటాయో అక్కడ పరికి పిట్ట అధిక సంఖ్యలో ఆకర్షించబడతాయి. తద్వారా చుట్టుప్రక్కల వున్న వేసవి వేరుశనగ పంటలో శనగపచ్చ పురుగును, పొగాకు లద్దెపురుగుల ఉధృతిని గణనీయంగా తగ్గిస్తాయి. పరికి పిట్ట కిటక నివారణలో కీలక పాత్ర వహిస్తున్నాయనటానికి ఇది ఒక చక్కని నిదర్శనం.
- కనీసం 14 జాతుల పక్షులు శనగపచ్చ పురుగు ఏరివేత క్షమతను కలిగి వుంటాయి. శనగలో దాదాపుగా 73 శాతం శనగ పచ్చ పురుగును ఈ రకమైన మిత్ర పక్షులు అరికడతాయి.
- పంటలలో సాళ్ళ మధ్య దూరం మిత్ర పక్షుల పురుగులను ఏరి తిను ప్రక్రియ మీద ప్రభావం చూపుతుంది. సాళ్ళ మధ్య దూరం 60 సెం.మీ. వున్నచోట పక్షుల ఉనికి ఎక్కువగానూ అదే 40 సెం.మీ. వున్న చోట తక్కువగానూ గమనించబడింది.
- శనగ పంటలో సముద్రపు కాకులు శనగ పచ్చ



పంటకు మేలు చేయు పక్షులు



1. వేరుశనగలో శనగపచ్చ పురుగును అరికట్టు పోలిస్‌పిట్ట, 2. నేరేడు పండ్లను ఆకర్షించు వరికి పిట్ట, 3. పొలము దున్ను సమయంలో వేరు పురుగును ఏరి తిను తెల్ల కొంగలు


పురుగును ఏరి తింటు వాటి ఉధృతిని తగ్గించడంలో దోహదం చేస్తాయి.

- మల్బరీ పండు చెట్ల మీద వివిధ జాతుల మిత్ర పక్షులు పండ్లను ఆహారంగా వినియోగించుకోబడి, కీటక భక్షి పక్షుల స్థావరంగా వుపయోగపడతాయి. 14 రకాల జాతుల కీటక పక్షులు ఈ పండ్లను ఆహారంగా తీసుకుంటాయి.
- నేరేడు చెట్టు, దాని పండ్లు, పరికి పిట్టకు స్థావరముగా ఎక్కువ కాలము వరకు వుపయోగపడుతుంది. తద్వారా చుట్టు పక్కల వున్న పంట పొలాల్లో శనగ పచ్చ పురుగు ఉధృతిని గణనీయంగా తగ్గిస్తాయి.
- 18 జాతుల పక్షులు వేరు పురుగును ఆహారంగా పంట దున్ను సమయంలో తిని వాటి సంతతిని 45 నుండి 65 శాతం వరకు తగ్గిస్తాయి.
- గుడ్లగూబలు తల్లివేరు పురుగులను రాత్రి వేళల్లో సమర్ధవంతంగా తిని వాటిని నిర్మూలిస్తాయి.
- గోరింకలు మరియు పిచ్చుకలు వ్యాధి సోకిన వేరు పురుగులను, శనగ పచ్చ పురుగులను తిని పరోక్షంగా బాక్టీరియా (బాసిల్లిస్ పాపిల్లె) మరియు వైరస్ (హెచ్.ఎన్.పి.వి) వ్యాప్తికి దోహదం చేస్తాయి.
- పక్షులు మాస్టర్డ్ సాఫ్లై ఏరి తింటూ 49 నుంచి 65 శాతం వరకు వాటి ఉధృతిని తగ్గిసాయి. ఇందులో తెల్లకొంగలొక్కటే పంటలో నీరు ఇచ్చిన తరువాత 60 శాతం వరకు సాఫ్లైను తగ్గించకలుగుతుంది.
- ఎక్కువగా పక్షులు తమ పిల్లలకు కీటక లార్వా దశలోని కీటకములను ఆహారంగా పెడతాయి. దీని వలన ఆ సమయంలో పంటలను ఆశించు పురుగుల ఉధృతి గణనీయంగా తగ్గుతుంది.

సిఫారసులు:

- వేరు పురుగు ఎక్కువగా వున్న ప్రాంతాలలో ఒకటి కంటే ఎక్కువసార్లు పొలమును దున్నుట వలన ఎక్కువగా పురుగులు బైటకు వచ్చి పక్షుల బారిన పడును.
- టి ఆకారము కర్రలను ఎకరమునకు 20 లేక హెక్టారుకు 50 చొప్పున పంట పొలములలో నాటిన ఎడల పక్షులకు పురుగులను వేటాడుటలో ఎంతో వుపయోగపడతాయి.
- పసుపు కలిపిన అన్నం మరియు నీటిని అమర్చిన పురుగులను తిను పక్షులు ఆ పంట ప్రాంతమునకు ఎక్కువగా వచ్చుటకు అవకాశము వుంటుంది.
- సీమ చింత మరియు మలబరీ చెట్లను పురుగులను తిను పక్షులు ఎక్కువగా ఆకర్షిస్తాయి. కనుక ఈ చెట్లను కాపాడుకొనుట మన బాధ్యత.
- మోదుగ చెట్లను గట్ల వెంబడి పెంచినచో పక్షుల దృష్టిని మరల్చి పురుగుల నిర్మూలన జరిగి తద్వారా పంటల దిగుబడిని ఎక్కువగా పొందవచ్చు.
- వాటిని పంట ప్రాంతములలో పెంచిన ఎడల పక్షులకు అనువైన స్థావరాలుగా వుపయోగపడతాయి.
- తక్కువ నిడివి గల పంటలలో అక్కడక్కడా పొడుగైన పంట మొక్కలు వేయడం వల్ల అవి పక్షి స్థావరాలుగా వుపయోగపడుతాయి.
- ప్రొద్దు తిరుగుడు పువ్వులో రామ చిలుకల వల్ల నష్టాన్ని తగ్గించుకోవడానికి 20 ఎకరాల పంటను ఒకే చోట వేయాలి. దీని వలన రామ చిలుకల వల్ల కలుగు నష్టాన్ని శాతాన్ని చాలా వరకు తగ్గించవచ్చు.
- హాని కారక పక్షుల ఉధృతిని తగ్గించటానికి జీవ సమగ్ర సమస్యరక్షణ పద్ధతులు మంచి ఫలితాల నిస్తాయి.
- సమగ్ర సస్యరక్షణలో తెల్లకొంగల ప్రాధాన్యతను గమనిస్తూ దాని స్థావరాలను మరియు వాటి సంతతిని పరిరక్షించుట తప్పనిసరి అంశము.
- విచక్షణా రహితంగా పంటలపై రసాయనిక ద్రావణముల పిచికారీ చేయుటవలన వాతావరణ కాలుష్యం మరియు పంటలకు మేలు చేయు పక్షుల సంతతి తరిగిపోయే ప్రమాదము వున్నది.
- రసాయనిక ద్రావణములు వాడకుండా వేప విత్తన ద్రావణమును పంటలపై పిచికారీ చేసినచో వాతావరణ కాలుష్యముండదు మరియు పంటలకు మేలు చేయు పక్షులను కాపాడుకొనవచ్చు.

చూడి పశువు సంరక్షణ



పశువు గర్భం ధరించినపుడు చూడి పశువుకు, గర్భంలో పెరుగుతున్న దూడకు సంరక్షణ అవసరం. గర్భకాలంలో మొదటి కొద్ది నెలల్లో దూడ పెరిగిన దానికి 4 రెట్లు వేగంగా చివరి రెండు నెలల్లో పెరుగుతుంది. కాబట్టి చూడి పశువుకు మంచి పోషకాహారం ఇవ్వాలి. చూడి చివరి రెండు నెలల్లో అదనపు దాణా లేదా పప్పు జాతికి చెందిన గడ్డి రూపంలో అదనపు పోషకాలను అందించాలి. దీని ద్వారా దూడ పెరుగుదలకే కాకుండా తల్లి సకాల పాల ఉత్పత్తికి అవసరమైన పోషకాలు అందుతాయి.

చూడి పశువు ఈనే దాకా పాలు తియ్యటం మంచి పద్ధతి కాదు. ఈతకు ముందు (7వ నెల) రెండు నెలలు తప్పనిసరిగా పాలు తీయడం ఆపేయాలి. ఇలా చేస్తే ఈత తరువాత కాలంలో పాల ఉత్పత్తి దెబ్బ తినకుండా వుంటుంది.

- పుట్టిన దూడకు పొట్టలో పురుగులు, నట్టల సమస్య లేకుండా చూడి చివరి 3 నెలల్లో తల్లికి పురుగులు పోయే మందు వెయ్యాలి.
- పాలు ఇవ్వని కాలంలో చూడి పశువు బరువు గణనీయంగా పెరగాలి. చూడి పశువు చివరి రెండు నెలల్లో 45-60 కిలోల బరువు పెరగాలి.

ఈతకు ముందు జాగ్రత్తలు

ఈతకు ముందు ఆవు శరీరంలో, ప్రవర్తనలో మార్పులు వస్తాయి. ఈతకి రెండు వారాల ముందు పొదుగు పెద్దగా అవుతుంది. కొన్ని సార్లు చన్నుల నుంచి పాలు కారుతుంటాయి. మానం ఉబ్బి తెల్లటి ద్రవం కారుతుంటుంది. పెల్విక్ లిగమెంట్లు వదులుగా అవుతాయి. (మక్కలు లొత్తలు పడతాయి). పశువు ఆందోళనతో వుండి సరిగా తినదు.

ఈ సమయంలో పశువు ఈత కోసం రైతు తయారీలు చేసుకోవాలి. ఈతకి ఒక వారం ముందు చూడి పశువును మిగిలిన పశువుల నుండి వేరుచేసి పొడిగా, శుభ్రంగా, ప్రశాంతంగా వుండే కొట్టంలో కట్టి వెయ్యాలి. ఎండు గడ్డితో ఎప్పుడూ పొడిగా వుండేలా పక్క వెయ్యాలి.

కొన్ని అదనపు తయారీలు:

- పశువు ఈనటానికి నెల రోజుల ముందు దగ్గరలో నున్న పశువుల డాక్టరుకి చెప్పి వుంచాలి.
- పశువుకు మలబద్ధకం వుంటే 30 మి.లీ. (లేదా అరకప్పు) అల్లం రసం తాగించాలి. దీనితో మల విసర్జన సాఫీగా అవుతుంది.
- పొదుగు వాయటం, నీరు చేరటం ఈనటానికి ముందు జరుగుతుంది. ఇది ఒక్కొక్కసారి బొడ్డు వరకు వుంటుంది. ఇది సహజమైన విషయమే. ఆందోళన పడవలసింది ఏమీ లేదు. కర్పూరనూనెతో మర్ధన చేస్తే రక్త ప్రసరణ బాగా జరిగి వాపు తగ్గుతుంది.

పశువు తనంతట తాను ఈనేలా చేయటం మంచి పద్ధతి

నీటి సంచి కనబడిన తరువాత సాధారణంగా 2 గంటలలో పశువు ఈనుతుంది. పశువు ఈనిన తరువాత 24 గంటలలో మాయ పడిపోతుంది.

పశువుల డాక్టరును ఎప్పుడు సంప్రదించాలి?

- నీటి సంచి కనపడిన రెండు గంటలకు కూడా దూడ కాళ్ళు బయటకు కనపడకపోతే,
- దూడ కాళ్ళు కనబడిన తరువాత ఎప్పుడైనా అరగంట పాటు ఎటువంటి మార్పు వుండకపోతే,
- రెండు కాళ్ళకు బదులు ఒకే కాలు బయటకి కనపడితే,
- ఈనిన 24 గంటలలో మాయ పడిపోకపోతే,

ఈనిన వెంటనే తీసుకోవాలసిన జాగ్రత్తలు:

- ఈనటానికి ముందు నొప్పులు మొదలయిన వెంటనే బెల్లంతోపాటు 100 గ్రాముల రీప్లొంటా (ఆయుర్వేద ఔషధము) తినిపించాలి. ప్రతి 6 గంటలకు ఒకసారి,

ఈనిన తరువాత 2-3 రోజుల వరకు ఈ మందు తినిపిస్తూ వుండాలి.

- దూడ పుట్టిన వెంటనే దాని ముక్కులు శుభ్రం చెయ్యాలి. లేకపోతే దూడ శ్వాస సరిగ్గా తీసుకోలేక పోవచ్చు. లేకపోతే దూడ ఊపిరాడక చనిపోవచ్చు. 6 అంగుళాలు వుంచి బొడ్డు తాడును కొత్త బ్లేడుతో కొయ్యాలి. రెండు వైపులా బొడ్డు తాడును ముడి వెయ్యాలి. కోసినచోట టింక్చర్ అయోడిన్ రాయాలి.
- ఆ తరువాత ముర్రు పాలను అరగంటా, గంట లోపు దూడకు తాగించాలి.
- పశువు ఈనిన 8-12 గంటలకు మాయ పడుతుంది. పశువు బలహీనంగా వుండి మాయ పడిపోకపోతే పశువుల డాక్టరును పిలవాలి. అంతేకాని మాయను కోసివెయ్యకూడదు. లోపలికి తోసివెయ్యకూడదు. ఇది పశువు ప్రాణానికే ముప్పు. పడిపోయిన మాయను పశువు తినకుండా చూడాలి.
- ఈనిన తరువాత పశువును వెచ్చని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి. దూడ పడుకోటానికి పక్కన ఎండు గడ్డితో పక్క వెయ్యాలి. దూడ పుట్టిన వెంటనే ఆవు దాని శరీరాన్ని నాకాలి. అలా చెయ్యకపోతే దూడ మీద తౌడు లేదా ఉప్పు చల్లి నాకేలా చేయాలి.
- అధిక పాల దిగుబడినిచ్చే పశువులు ఈత తరువాత సున్నం (కాల్షియం) లోపం కారణంగా పాలజ్వరానికి గురి కావచ్చు. ఇటువంటి పరిస్థితుల్లో పశువుల డాక్టరు ద్వారా కాల్షియం ఇంజెక్షన్ ఇప్పిస్తే కోలుకుని మంచి పాలదిగుబడినిస్తుంది.

పునరుత్పత్తి సమస్యలు, చూలు కట్టకపోవటం

వరుసగా మూడు సార్లు ఎదకు వచ్చిన తరువాత కూడా పశువు చూలు కట్టకపోతే పునరుత్పత్తికి సంబంధించిన సమస్యలుండాలి. అటువంటప్పుడు పశువుల డాక్టరుకు చూపించి, సలహా మేరకు చికిత్స చేయించాలి.

చూలు కట్టకపోవటానికి కొన్ని కారణాలు:

- ఎద కాలం సరిగ్గా గుర్తించక ఆలస్యంగా (కృత్రిమ) గర్భధారణ చెయ్యటం.
- కృత్రిమ గర్భధారణ సరిగ్గా చేయకపోవటం.
- కృత్రిమ గర్భధారణకు వుపయోగించిన వీర్యం మంచిది కాకపోవడం.
- పశువులో పునరుత్పత్తి సమస్యలు.

ఇటువంటి పరిస్థితుల్లో రైతు మరింత జాగ్రత్తగా కృత్రిమ గర్భధారణ మళ్ళీ చేయించాలి. లేదా సహజంగా కట్టించాలి. నిపుణుల సలహా పొందాలి. కొన్ని సమస్యల కారణంగా పశువు చూడి కట్టదని నిర్ధారణ అయితే దానిని మిగిలిన పశువుల నుంచి వేరు చేసి చికిత్స చేయించాలి. లేదా ఇతర పనులకు వుపయోగించాలి.

చూలు కట్టకపోతే ఏం చెయ్యాలి:

- రోజు ఎద లక్షణాల కోసం గమనించాలి. లక్షణాలు కనపడగానే గర్భధారణ చేయించాలి.
- అసలు ఎదుకు రాని పశువులను ఆలస్యం చెయ్యకుండా పరీక్ష చేయించాలి.
- సకాలంలో గర్భపరీక్ష చేయించాలి.
- మూడుసార్లు వరుసగా చూలు కట్టకపోతే జననాంగాల జబ్బులకు డాక్టరుతో పరీక్ష చేయించాలి.
- పశువుకు మంచి పోషకాహారం, పచ్చిమేత తినిపించాలి. ఒకవేళ పచ్చిమేత తగినంత మోతాదులో దొరకకపోతే నిపుణులను సంప్రదించి విటమిన్ 'ఎ' ఇంజెక్షన్లు ఇవ్వాలి.
- పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా వుండాలి. ప్రత్యేకించి పునరుత్పత్తి జబ్బులు రాకుండా ఈత సమయంలో పరిశుభ్రమైన పరిస్థితులు కల్పించాలి.
- కొనేటప్పుడు రైతు మంచి పశువును ఎంపిక చేయాలి. దాని ముందు తరాల పాలదిగుబడులు, పునరుత్పత్తి జబ్బులు వంటి వాటిని గురించి తెలుసుకోవాలి.

అసామాన్యమైన స్రావము

ఈత సమయంలో కానీ, లోపల మాయ మిగిలిపోవటం వల్ల గానీ పశువు గర్భసంచిలో బాక్టీరియా దాడి కారణంగా పునరుత్పత్తి సమస్యలు ఏర్పడతాయి. ఇటువంటప్పుడు కృత్రిమ గర్భధారణ చేయించిన పశువు చూలు కట్టదు. అంతే కాకుండా పశువు మానం నుండి రక్తంతో కూడిన తెల్లటిద్రవం స్రవిస్తూ వుంటుంది. చెడు వాసన వస్తుంటుంది. ఎటువంటి ఆలస్యం చెయ్యకుండా పశువును డాక్టరుకు చూపించాలి. పశువుల డాక్టరు సమస్యకు కారణాలు తెలుసుకోటానికి పరీక్షలు చేసి ఆ ప్రకారంగా చికిత్స చేస్తారు. దీని ద్వారా పశువుకు బాధ నుంచి ఉపశమనం లభించటమే కాకుండా రైతుకు పాల దిగుబడిలో నష్టం వుండదు.

"తెలంగాణాలో వ్యవసాయ పథకాల సమాచారం మహిళా రైతులకు అందటం లేదు"

మహిళా రైతుల స్థితిగతులపై అధ్యయనంలో వెల్లడి

ఆశాలత, మహిళా రైతుల హక్కుల వేదిక

తెలంగాణాలో మహిళా రైతుల భూమి యాజమాన్య హక్కులు, వారికి వ్యవసాయ పథకాల అందుబాటును అర్థం చేసుకోవటానికి గ్రామ్య సంస్థ ఆధ్వర్యంలో నాలుగు జిల్లాలలో నాలుగు గ్రామాలను ఎంచుకుని క్షుణ్ణంగా అధ్యయనం చేయడం జరిగింది. ఈ అధ్యయనంలో కేరింగ్ సిటిజెన్స్ కలెక్టివ్, ఎ.ఎస్.డి.ఎస్, రైతు స్వరాజ్య వేదిక, అంకిత సంస్థలు సహకారం అందించాయి. మెదక్ జిల్లా, సిద్ధిపేట మండలంలోని బుస్సాపూర్ గ్రామం, ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామం, నల్గొండ జిల్లా మిర్యాలగూడా మండలంలోని దొండావారిగూడెం గ్రామం, ఖమ్మం జిల్లా దుమ్ముగూడెం మండలంలో లచ్చిగూడెం గ్రామాలలో ఒక ప్రశ్నావళితో ఇంటింటి సర్వే జరిగింది. తెలంగాణాలో వున్న వివిధ భౌగోళిక ప్రాంతాలను, మైదాన, ఆదివాసీ అటవీ ప్రాంతాలను, వర్షాధారిత, నీటి పారుదల గల ప్రాంతాలను, అన్ని సామాజిక వర్గాలు గల ప్రాంతాలను అధ్యయనం చేసే ఉద్దేశంతో పై గ్రామాలను ఎంపిక చేసుకోవటం జరిగింది.

ఈ ప్రశ్నావళిలో ప్రధానంగా కుటుంబ సభ్యుల వివరాలు, చదువు, ప్రధాన వృత్తి, వ్యవసాయం 6 నెలలకు ఎక్కువ చేస్తున్నారా లేక తక్కువ చేస్తున్నారా, పొలాలలో కూలి పని చేస్తే ఏడాదిలో ఎన్ని రోజులు చేస్తున్నారు, కుటుంబంలో భూమి ఎవరికి ఎంత వుంది, కౌలు కు తీసుకోవటం, ఇవ్వటం చేస్తున్నారా, కౌలు రైతుల రుణ అర్హత కార్డుల గురించి అవగాహన వుందా, బ్యాంకుల నుండి పంట రుణాలు, పంటల బీమా, సబ్సిడీ పై విత్తనాలు తదితర ఉత్పాదకాలు అందుతున్నాయా, సమాచారం ఎంతవరకు అందుతున్నది, మహిళలకు వ్యవసాయ వేతనం ఎంత వస్తున్నది, కుటుంబాలకు అప్పు ఎంత వుంది, పంటలకు ధర ఎంత లభిస్తున్నది మొదలైన అంశాలు వున్నాయి. ఇంటింటికి తిరిగి సర్వే చేయటంతో పాటు అధికారిక సమాచారం తెలుసు కోవటానికి సమాచార హక్కు చట్టం క్రింద దరఖాస్తులు పెట్టటం, గ్రామానికి సంబంధించిన సమాచారాన్ని వి.అర్.వోల నుండి తీసుకోవటం కూడా ఈ అధ్యయనంలో భాగంగా జరిగింది. సర్వేలో సేకరించిన గణాంకాలను విశ్లేశించగా ఈ క్రింది విషయాలు వెల్లడయ్యాయి:

మహిళలు నడిపిస్తున్న కుటుంబాలు - జీవనోపాధి

మొత్తం సర్వే చేసిన 992 కుటుంబాలలో 20.1 శాతం కుటుంబాలను మహిళలు నడిపిస్తున్నారు - వీరిలో భర్తలు చనిపోయిన వారే కాక భర్తలు వుండి కూడా వ్యవసాయంతో సహా కుటుంబ బాధ్యతలను మోస్తున్నవారు కూడా వున్నారు, ఎవరూ లేకుండా ఒంటరిగా వున్న మహిళలు కూడా వున్నారు.

65 శాతం కుటుంబాలు వ్యవసాయము, వ్యవసాయ కూలీ పై ఆధారపడి బ్రతుకుతున్నారు. మిగిలిన వారు ఇతర కూలి పని (ఉపాధి హామీ పని, ఇటుక బట్టీలు, భవన నిర్మాణం వంటివి), అటో నడపటం, ఉద్యోగాలు, బీడీలు చేయటం, మెకానిక్ పని, కిరాణా దుకాణాలు, చిన్న వ్యాపారాలు వంటి పనులపై ఆధారపడి బ్రతుకుతున్నారు. వ్యవసాయ కూలీ పని, ఉపాధి హామీ పని, బీడీలు చేయటం ఎక్కువగా మహిళలు చేస్తున్నారు. కొద్ది మంది మహిళలు టీచర్లుగా, అంగన్వాడీ వర్కర్లుగా ఉద్యోగాలు చేస్తున్నారు. ఎటువంటి పని చేయలేని కొద్ది మంది వృద్ధులు, వితంతువులు పెన్షన్ల పై ఆధారపడి బ్రతుకుతున్నారు.

మహిళా రైతులు తమ భూమిలో పని చేస్తూనే ఇతరుల భూములలో సంవత్సరానికి దాదాపు 3 నెలలు కూలి పనికి వెళుతున్నారు. పురుషులకు మహిళలకు వ్యవసాయ వేతనంలో ఇప్పటికీ వ్యత్యాసం కొనసాగుతున్నది. మహిళలకు సాధారణంగా వ్యవసాయ కూలీ రోజుకి 100-120 రూ. వరకు వుంటే పురుషులకు రోజుకి 200 రూ. వుంది. నాట్లు, కలుపుల సమయంలో డిమాండ్ ఎక్కువగా వున్నప్పుడు మాత్రం మహిళలకు ఒక నెల రోజులు రోజుకి 200రూ. వేతనం లభిస్తున్నది. పత్తి తీసినందుకు వేతనం కిలోకి 5 రూ. చొప్పున చెల్లిస్తున్నారు. మహిళలతో పోలిస్తే పురుషులు గ్రామం బయట చేసే పనులు, కూలీ పనులు ఎక్కువగా వున్నాయి. వేతనం కూడా 250 నుండి 300 రూల వరకు లభిస్తున్నది.

భూమి

సర్వే చేసిన మొత్తం 992 కుటుంబాలలో 751 కుటుంబాలకు భూమి వుంది. అంటే 25 శాతం కుటుంబాలకు ఎటువంటి భూమి లేదు. ఈ కుటుంబాలలో మొత్తం 1083 మందికి భూమి వుంటే వారిలో 100 మందికి అర్ధ ఎకరం కంటే తక్కువ భూమి వుంది, అంటే వారు కూడా భూమి లేని వారిగానే పరిగణించాలి. 751 కుటుంబాలలో మూడింట రెండు వంతుల కుటుంబాలలో మహిళలకు కూడా ఎంతో కొంత భూమి వారిపేరు మీద రిజిస్టర్ చేసి వుంది. సర్వే చేసిన నాలుగు గ్రామాల పహాని ప్రకారం మొత్తం పట్టాదారులలో 23 శాతం మహిళా పట్టాదారులు వున్నారు, వారికి గ్రామంలో వున్న మొత్తం భూమిలో సగటున 20.2 శాతం భూమి వుంది. అయితే వారిలో 69 మందికి అర్ధ ఎకరం కంటే తక్కువ భూమి వుంది. వివరాలు క్రింద పట్టికలో చూడవచ్చు.

ఈ క్రింది కారణాల వల్ల మహిళలకు భూమి వచ్చిందని గ్రామాలలో జరిపిన చర్చలలో తెలిసింది:

1. భర్త చనిపోయిన తర్వాత ఆ భూమి వారసత్వంగా రావటం. ఇది చిన్న వయసులో విధవలు అయిన వారి విషయంలో జరగలేదు.
2. ప్రభుత్వ భూ పంపిణీ కార్యక్రమంలో మహిళలకు అసైన్డు భూమి ఇవ్వటం
3. కొనుక్కున్న భూమిని మహిళల పేరు మీద రిజిస్టర్ చేయటం (ప్రభుత్వ పథకాలు అందుతాయనే ఉద్దేశంతో)
4. అన్న దమ్ములు లేని మహిళలకు తల్లితండ్రుల భూమిలో వాటా రావటం

కుటుంబ ఆస్థిలో కొడుకులకు కూతుళ్ళకు సమాన భాగం ఇవ్వాలనే హిందూ వారసత్వ సవరణ చట్టం అమలులో వున్నప్పటికీ చాలా కుటుంబాలు ఆ విధంగా కూతుళ్ళకు వ్యవసాయ భూమిలో వాటా ఇవ్వటానికి సిద్ధంగా లేవు. ఆడపిల్లలకు కట్నం ఇచ్చి పెళ్లి చేస్తున్నందు వల్ల ఖర్చు అవుతున్నది కనుక భూమిలో వాటా ఇవ్వనక్కరలేదనే వాదన బలంగా ముందుకొచ్చింది.

బ్యాంకు రుణాలు

భూమి కలిగిన వారిలో 64 శాతం మంది రైతులకు పంట రుణాలు అందాయని సర్వేలో తేలింది. అసైన్డు భూమి పట్టాలున్న మహిళలు కూడా పంట రుణాలు తీసుకున్నారు. అయితే మెజారిటీ రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు అందలేదు. ఆదివాసీ గ్రామాలలో తక్కువ మంది రైతులకు పంట రుణాలు అందినట్లు తేలింది. రుణాలు అందిన వారిలో 75 శాతం మందికి ఎకరానికి 5000 -10000 రూపాయలు మాత్రమే అందాయి. వీరిలో ఎక్కువ మంది మొక్కజొన్న వరి, పత్తి, సోయాబీన్ వేసిన రైతులే. ఒక్క దొండవారి గూడెం గ్రామంలో మాత్రం దాదాపు భూమి వున్న రైతులందరికీ ఎకరానికి 25000 రూ. పంట ఋణం (వరి పంటకు) అందింది. ఇందుకు కారణం ఈ గ్రామానికి నాగార్జున సాగర్ కాలువ ద్వారా నీటి పారుదల సౌకర్యం వుంది, ఈ రైతులు తిరిగి కట్టగలరనే భరోసా తోనే బ్యాంకులు స్కేల్ ఆఫ్ ఫైనాన్సు ప్రకారం రుణాలు ఇచ్చాయి. ఈ గ్రామంలో మహిళలకు కూడా తగినంత భూమి వుండి పంట రుణాలు తీసుకోగలిగారు.

ప్రయివేటు రుణాలు

పంట రుణాలు అందిన వారు, అందని రైతులు కూడా ప్రైవేటు రుణాలు ఎక్కువగా తీసుకున్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం అందక పోవటం వల్ల వడ్డీ వ్యాపారులు, డీలర్లు,

గ్రామం పేరు /జిల్లా	మొత్తం పట్టాదారులు	మహిళలు	అర్ధ ఎకరం కంటే తక్కువ	భూమి శాతం
బుస్సాపూర్ - మెదక్	650	118 (18.1%)	28	22%
దొండవారి గూడెం - నల్గొండ	375	111 (29.6%)	20	23%
కేస్లాపూర్ - ఆదిలాబాద్	233	53 (22.7%)	-	17%
లచ్చిగూడెం - ఖమ్మం	485	110 (22.68%)	21	20.1%

బంధువులు, స్నేహితుల వద్ద విపరీతమైన వడ్డీకి అప్పులు చేసారు. వడ్డీ రేటు నెలకు 100 రూపాయలకు 2 నుండి 5 రూ. వరకు వుంది. ఈ ప్రైవేటు రుణాలు మెదక్, నల్గొండ జిల్లాలలో ఎక్కువ వున్నాయి. ఇక్కడ బోరు బావులు తవ్వటానికి రుణాలు ఎక్కువగా తీసుకున్నారు.

పంటల బీమా

సర్వే చేసిన మొత్తం 998 మంది రైతులలో 275 మంది రైతులు మాత్రమే పంట బీమా చేసారు, వారిలో మెదక్ జిల్లా బుస్సాపూర్ గ్రామంలో అత్యధికంగా 242 మంది రైతులు మొక్కజొన్న పంటకు ఎకరానికి 250 రూ లు కట్టినట్లు (పంట ఋణంలో భాగంగా కాకుండా) రసీదులు చూపించారు. వారిలో 25 మందికి మాత్రమే బీమా అందింది. మహిళా రైతులకు పంట బీమా గురించి అసలు అవగాహన లేదు.

వ్యవసాయ శిక్షణలు - విస్తరణ

సర్వే చేసిన కుటుంబాలలో కేవలం పది శాతం మంది మాత్రమే ఏదో ఒక రకమైన వ్యవసాయ శిక్షణకు హాజరయ్యారు, అది కూడా స్వచ్ఛంద సంస్థలు నిర్వహించిన శిక్షణకే తప్ప వ్యవసాయ శాఖ శిక్షణకు కాదు. వారిలో కూడా 80 శాతం పురుషులే. కొద్ది మంది రైతులు మాత్రమే మండల కేంద్రంలో వున్న వ్యవసాయ అధికారిని కలసి సమాచారం తీసుకున్నట్లు చెప్పారు. అత్యధిక శాతం మంది రైతులకు వ్యవసాయ సంబంధిత సమాచారం టి.వి.ల ద్వారానూ, విత్తనాలు ఎరువుల డీలర్ల ద్వారానూ తెలుస్తున్నట్లు చెప్పారు. చాలా మంది రైతులు తమ తోటి రైతుల నుండి సమాచారం తెలుసుకున్నట్లు తెలిపారు. మహిళా రైతులకు వ్యవసాయ విస్తరణ అనేది వ్యవసాయ శాఖ నుండి ఏమాత్రం అందటం లేదు. వ్యవసాయ అధికార్లు ఈ గ్రామాలను సందర్శించి రైతులకు నేరుగా ఎటువంటి సమాచారం, శిక్షణలు ఇవ్వటం లేదని తెలిసింది. మహిళలకు ఎన్.పి.ఎం. పద్ధతుల గురించి ఐ.కె.పి. గ్రూపులలో (అవి నడిచిన చోట) కొంత సమాచారం అందినట్లు తెలిసింది.

ఉత్పాదకాలు - ఇన్పుట్ సబ్సిడీ

సబ్సిడీ పై విత్తనాలు, ఎరువులు వంటి ఉత్పాదకాలు, యంత్ర పరికరాలు 40 శాతం మంది రైతులకు మాత్రమే అందాయి. మెదక్ జిల్లా బుస్సాపూర్ గ్రామంలో మొక్కజొన్న విత్తనాలు, డ్రిప్‌లు, ఎరువులు దాదాపు 70 శాతం రైతులకు అందాయి. నల్గొండ జిల్లా దొండవారిగూడెం గ్రామంలో 50 శాతం మంది రైతులకు వరి విత్తనాలు అందాయి. అయితే ఖమ్మం, ఆదిలాబాదు జిల్లాలలో ఆదివాసీ గ్రామాలలో మెజారిటీ రైతులకు ఇవేవీ అందలేదు. ఇచ్చిన విత్తనాలు కూడా సమయానికి అందటం లేదని, సోయాబీన్ విత్తనాలు మొలకెత్తలేదని మహిళా రైతులు చెప్పారు. అందుచేత ఆదిలాబాదు జిల్లాలో రైతులు సోయాబీన్ విత్తనాలను అధిక రేటుకు ప్రైవేటులో కొనవలసి వచ్చింది.

మార్కెటింగ్

సర్వే చేసిన గ్రామాలలో తమ పంటలను అమ్మిన మొత్తం 827 మంది రైతులలో 454 మంది మార్కెట్ యార్డులలో, 254 మంది దళారులకు, వ్యాపారులకు, 14 మంది ఐ.కె.పి. గ్రూపులకు, కొద్ది మంది రైతు బజారులలో అమ్మారు. ఖమ్మం జిల్లా లచ్చిగూడెంలో దాదాపు ఆదివాసీ రైతులందరూ తాము పండించిన వరి, పత్తి పంటలను గ్రామంలోనే వ్యాపారులకు అతి తక్కువ ధరలకు అమ్మారు (వరి క్వింటాలుకు 900, పత్తి క్వింటాల్‌కు 3,200 రూ.) ఈ గ్రామంలో మహిళలు ఎవరికీ మార్కెట్ యార్డ్‌లో అమ్మితే అధిక ధర వస్తుందనే విషయమే తెలియదు. మిగిలిన గ్రామాలలో ఎక్కువగా మగవారే మార్కెట్ యార్డులకు వెళుతున్నప్పటికీ 20 శాతం మహిళలు కూడా మార్కెట్ యార్డ్‌లకు వెళ్లి మక్క జొన్న, వరి వంటి పంటలను అమ్ముతున్నారు. కూరగాయలను ఎక్కువగా రైతు బజారులలోనూ, గ్రామంలోనూ మహిళలే అమ్ముతున్నారు. టోకున అమ్మే చోట మాత్రం మగ వారు అమ్ముతున్నారు, వచ్చిన డబ్బును మగవారే అదుపు చేస్తున్నారు.


మొత్తం మీద ఈ అధ్యయనంలో తేలిందేమంటే భూమి వున్న మహిళా రైతులకు కూడా వ్యవసాయ సమాచారం, విస్తరణ కార్యక్రమాలు అందటం లేదు. వ్యవసాయ కూలీ పురుషులతో సమానంగా దొరకటం లేదు. స్వంత భూమి వున్నప్పటికీ దానిపై పూర్తి అధికారము, ఆ భూమిలో ఏ పంట పండించాలి అనే నిర్ణయాధికారం, వ్యవసాయ ఆదాయం పై అదుపు వుండటం లేదు. ప్రభుత్వం నుండి సబ్సిడీ పై అందాల్సిన ఉత్పాదకాలు సరిగా అందటం లేదు. మహిళలకు ఇచ్చిన అసైన్డు భూమి రాళ్ళూ రప్పలతో నిండి వుండటం వల్ల సగానికి పైగా సాగులో లేదు.

విత్తన భాండాగారంగా తెలంగాణా మారాలంటే - రైతాంగ అనుకూల విత్తన విధానం అవసరం

జన్యు మార్పిడి పంటల క్షేత్ర పరీక్షల అనుమతికి

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలి

తెలంగాణా రైతు జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్



భారతదేశ విత్తన భాండాగారంగా తెలంగాణాను మారుస్తామనే కలలను ప్రభుత్వాలు చాలాకాలంగా అమ్ముతున్నాయి. 16,000 కోట్ల టర్నోవర్ కలిగిన విత్తన మార్కెట్‌లో తెలంగాణా ఇప్పటికే 60 శాతం వాటా కలిగి వుంది. కానీ ఇది కంపెనీల కోసం విత్తనాలను కాంట్రాక్ట్ పద్ధతిలో ఉత్పత్తి చేస్తున్న రైతులకు గానీ, వినియోగదారులుగా విత్తనాలను కొని వాడుకుంటున్న రైతులకు గానీ ఎన్నడూ లాభం చేయలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో కంపెనీల కోసం బీటీ పత్తి విత్తనాలను ఉత్పత్తి చేస్తున్న రైతుల దుస్థితిపై, ఖమ్మం జిల్లాలో హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలను ఉత్పత్తి చేస్తున్న రైతుల దుస్థితిపై ఇప్పటికే అనేక రిపోర్టులు వెలువడ్డాయి. ఈ రైతులు కంపెనీల చేతుల్లో, ఆర్గనైజర్ల చేతుల్లో దోపిడీకి గురయ్యారు. వాస్తవానికి కాంట్రాక్ట్ పద్ధతిలో విత్తనోత్పత్తి చేయిస్తున్న ఈ కంపెనీలు ఈ విత్తనోత్పత్తిని చట్టం ప్రకారం నమోదు చేసుకోవాల్సి ఉండగా, ఒక్క సారి కూడా కంపెనీలు ఈ పని చేయలేదు.

తెలంగాణా రైతు జే.ఏ.సి తీర్మానం (21.12.2015)

ఈ సమావేశం రైతు ను విత్తన సంరక్షకులుగా, వుత్పత్తి దారులుగా, వినియోగదారులుగా గుర్తిస్తున్నది. తెలంగాణా ను విత్తన భాండాగారం గా మార్చాలనే ప్రయత్నం కేవలం కంపెనీ లకు మాత్రమే కాక రైతులకు లాభం చేకూర్చే విధంగా వుండాలి. విత్తనరంగంలో బహుళజాతి కంపెనీల గుత్తాధిపత్యం పోయి రైతులు స్వయం ప్రతిపత్తి సాధించాలి. ఈ దిశలో రాష్ట్ర ప్రభుత్వం విత్తన విధానాన్ని, నియంత్రణ వ్యవస్థను, సదుపాయాలను, చట్టాలను రూపొందించాలి. ఈ విధానాలు సంరక్షకులుగా, ఉత్పత్తిదారులుగా, వినియోగదారులుగా రైతుల హక్కులు నిర్వచించి, కంపెనీ ల పై నియంత్రణకు పటిష్టమైన యంత్రాంగాన్ని రూపొందించాలి. అంతే కాక విత్తన పరిశోధలు, ఉత్పత్తి, పంపిణీలలో ప్రభుత్వ భాగస్వామ్యం విస్తృత పరచాలి. వాతావరణ మార్పులు తట్టుకునే విధ్ధంగా, రైతులకు పెరుగుతున్న రిస్క్ (నష్టం కలిగే అవకాశాలు) తగ్గే విధ్ధంగా విత్తనోత్పత్తి జరగాలి. స్థానిక పరిస్థితులకు అనుకూలంగా వుండే బహుళ పంటల విధానాన్ని ఒక లక్ష్యంగా ఎంచుకోవాలి. జీవ భద్రత సమస్యలు వుండే జన్యుమార్పిడి సాంకేతికాలను నియత్రించడానికి ఈ విత్తన విధానం తోడ్పడాలి.

(రౌండ్ టేబుల్ సమావేశంలో)

మరో వైపు ప్రతి సంవత్సరం విత్తన వినియోగ దారులుగా రైతులు విత్తనాలకోసం స్టోర్ల ముందు పొడవైన క్యూలు కట్టడం, లాటీ ఛార్జీలకు గురవ్వడం, పెద్ద ఎత్తున నకిలీ విత్తనాల వల్ల నష్టపోవడం, కంపెనీలు తమకేమీ సంభంధం లేదని చేతులెత్తేయడం మనం చూస్తున్నాం. ఇటువంటి సందర్భాలలో ప్రభుత్వాలు కూడా ఏ చర్యా తీసుకోవడం లేదు. విత్తన నియంత్రణా చట్టాలు భారతదేశంలో చాలా బలహీనంగా ఉన్నాయి. పైగా 1966 విత్తన చట్టంతో సహా అవన్నీ ప్రైవేట్ విత్తన కంపెనీలు పెద్దగా ఉనికిలో లేనప్పుడు రూపొందినవి. 1983 సీడ్ కంట్రోల్ ఆర్డర్ కూడా రోజు రోజుకూ బలహీన మవుతున్నది.

ఇదే సమయంలో ప్రభుత్వ రంగ విత్తన పరిశోధనా సంస్థలు, యితర విత్తన సంస్థలు చాలా బలహీన పడ్డాయి. ఈ రోజు పత్తి, మొక్క జొన్న, కూరగాయల విత్తనాల పరిశోధనలలో, మార్కెట్‌లో ప్రభుత్వ రంగ సంస్థల వాటా శూన్యం. తక్కువ పరిమాణం, అత్యధిక విలువ కలిగిన పంటల హైబ్రిడ్ విత్తనోత్పత్తిలో ప్రైవేట్ కంపెనీలకు ఆసక్తి ఎక్కువ. ఈ స్థితిలో తెలంగాణా ప్రాంతానికి అనువైన ఆహార పంటలు మాయమైపోతూ, కేవలం పత్తి, మొక్క జొన్న, పంటల వైపు రైతులు బలవంతంగా నెట్టబడ్డారు. ఈ పరిణామం ఈ ప్రాంతంలో పదే పదే పంటల వైఫల్యానికి దారి తీస్తున్నది. ఈ కారణం చేత రైతుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్నాయి.

ఒక్క పత్తి విత్తనం విషయంలో తప్ప, మిగిలిన పంటల విత్తన ధరలను ప్రభుత్వాలు ఎప్పుడూ నియంత్రించడం లేదు. ఈ కారణం చేత కొన్ని పంటల విత్తనాల ధరలు గత కొద్ది సంవత్సరాలలో విపరీతంగా అనేక రెట్లు పెరిగి పోయాయి.

జన్యు మార్పిడి బీటీ పత్తి పంట విత్తన పేటెంట్లు, రాయల్టీల సమస్యను అదనంగా ముందుకు తీసుకు వచ్చింది. పత్తి విత్తనాలపై ఒక కంపెనీకి ఏర్పడిన ప్రత్యేక హక్కులు, కేవలం విత్తన పరిశోధనలపై పరిమితులను విధించడమే కాకుండా, పరిశోధనా ఖర్చులను కూడా విపరీతంగా పెంచేశాయి. అనేక జీవ భద్రతా సమస్యలను ముందుకు తెచ్చాయి.

2004లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఒక కొత్త విత్తన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టినా, అది పెండింగ్ లోనే వుండిపోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర స్థాయిలో విత్తన చట్టాన్ని తీసుకు వచ్చేందుకు 2 సార్లు చేసిన ప్రయత్నాలు కంపెనీల, కేంద్ర ప్రభుత్వ జోక్యం వల్ల ముందుకు వెళ్ళకుండా ఆగిపోయాయి.

ఈ స్థితిలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం "ప్రజల భాగస్వామ్యంతో విత్తన యాజమాన్యం" అవగాహనను బలోపేతం చేసేందుకు పూనుకోవాలనీ, విత్తన కంపెనీలు రైతులకు జవాబుదారీగా వుండేలా, విత్తనోత్పత్తి చేసే రైతులకు లాభసాటి ధరలు ఇచ్చేలా, పంటల ఉత్పత్తిలో రైతులకు రిస్క్ తగ్గేలా హామీ ఇస్తూ రాష్ట్ర స్థాయిలో ఒక సమగ్ర విత్తన చట్టాన్ని తీసుకు రావాలని కోరుతున్నాం.

మా డిమాండ్లు:

1. ప్రభుత్వ రంగంలో విత్తన పరిశోధనను, సీడ్ కార్పోరేషన్‌ను బలోపేతం చేయడం ద్వారా రాష్ట్ర రైతుల విత్తన అవసరాలను తీర్చాలి.
2. ప్రభుత్వరంగంలో తయారైన బ్రీడర్ విత్తన రకాలను మరియు హైబ్రిడ్ విత్తనాలను రైతులకు,రైతుల సహకార సంఘాలకు వుచితంగా అందుబాటులో వుంచాలి.
3. రైతుల భాగస్వామ్యంతో విత్తన యాజమాన్యాన్ని (వుత్పత్తి, పంపిణీ, నిల్వ, మార్కెటింగ్) పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి.
4. రైతులు స్వయంగా ఎంపిక చేసిన రకాలను మార్కెట్‌కు అనుసంధానం చేసుకునేలా ప్రభుత్వం ఒక వేదికను నిర్మించాలి.
5. ఆహార పంటల ఉత్పత్తిలోనూ, వాణిజ్య పంటల వుత్పత్తిలోనూ హైబ్రీడ్స్ కాకుండా రకాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రధాన దృష్టి సారించాలి.
6. రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్దిష్టంగా ఈ క్రింది హక్కులు కల్పించేలా రాష్ట్ర స్థాయిలో కొత్త విత్తన చట్టాన్ని తీసుకు రావాలి .

   అ) టెక్నాలజీ పేరుతో వసూలు చేస్తున్న రాయల్టీలపై నియంత్రణ, విత్తన ధరలపై నియంత్రణ

   ఆ) పంట నష్టం జరిగినప్పుడు రైతులకు తగిన నష్ట పరిహారం అందించేలా,నష్టాలకు కారకులైన వారికి భారీ జరిమానా విధించేలా చట్టాన్ని పటిష్టం చెయ్యాలి.

6. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ యార్డ్ కమిటీల చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి. కంపెనీలు కాంట్రాక్ట్ పద్ధతిలో రైతులతో చేయిస్తున్న విత్తనోత్పత్తులను ఈ

చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం నమోదు చేసేలా, కంపెనీ, సీడ్ ఆర్గనైజర్, విత్తనోత్పత్తి రైతు, ప్రభుత్వ ప్రతినిధి ఈ ఒప్పందం పై సంతకాలు చేసేలా పటిష్ట చర్యలు చేపట్టాలి.

7. విత్తనోత్పత్తి చేసే రైతుల హక్కులను కాపాడాలి.

8. పైగా ఇటీవల కంపెనీలు విత్తన పాకెట్లపై ట్రూత్ ఫుల్ లేబుల్ కూడా అవసరం లేదని వాదిస్తున్నాయి. ట్రూత్ ఫుల్ లేబుల్ ఉంటేనే కంపెనీలు నాసి రకం విత్తనాలను విక్రయించి రైతులను మోసం చేస్తున్నాయి. ఇక అదికూడా లేకుంటే రైతులు మరింత నష్టపోతారు. కంపెనీల ఈ వైఖరిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.

జన్యు మార్పిడి పంటల క్షేత్ర పరీక్షలపై :

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్‌లో జరుగుతున్న 8వ జాతీయ విత్తన కాంగ్రెస్‌లో పాల్గొంటున్న విత్తన కంపెనీలను సంతోష పెట్టేందుకు విచక్షణా రహితంగా పరుగులు తీస్తున్నది. దీనికి అనుగుణంగా రాష్ట్రంలో జన్యు మార్పిడి పంటల క్షేత్ర స్థాయి పరీక్షలకు “అభ్యంతరం లేదని సర్టిఫికేట్ ఇచ్చేందుకు 6 గురు అధికారులతో ఒక కమిటీని నియమిస్తూ 27-10-2015న ఒక జీవోను (జీవో ఆర్.టీ 496) విడుదల చేసింది.

జన్యు మార్పిడి పంటల విషయంలో సుప్రీం కోర్టు నియమించిన సాంకేతిక నిపుణుల కమిటీ, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ “జీవ భద్రతను అంచనా వేసే వ్యవస్థలను దేశంలో బలోపేతం చేసే వరకూ జన్యు మార్పిడి పంటల క్షేత్ర పరిక్షలపై 10 సంవత్సరాలపాటు మారిటోరియం విధించాలని ఇప్పటికే స్పష్టంగా చెప్పాయి. క్షేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నప్పుడు జన్యువుల కల్తీని నివారించలేరని ప్రపంచ వ్యాప్త అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి.

అ) యూరప్ దేశాలు తాము అమెరికా నుండి దిగుమతి చేసుకుంటున్న వరి బియ్యంలో జన్యు మార్పిడి విత్తన క్షేత్ర పరీక్ష వరి రకాలను కనుగొని బియ్యం దిగుమతులను నిలిపి వేశాయి. దీని వల్ల అమెరికా రైతులు 2006లో 1 బిలియన్ డాలర్లు నష్టపోయారు (బేయర్ కంపెనీ దీనికి ప్రతిఫలంగా 750 మిలియన్ డాలర్లను రైతులకు నష్ట పరిహారంగా చెల్లించింది .

ఆ) అమెరికాలో 8 సంవత్సరాల క్రితం పరీక్షించిన జన్యుమార్పిడి గోధుమ విత్తనాలు యిటీవల మళ్ళీ ప్రత్యక్షమయ్యాయి. దీనితో జపాన్, కొరయా దేశాలు 2013-2014లో అమెరికా నుండి గోధుమ దిగుమతులను రద్దు చేసుకున్నాయి.

ఇ) బికనీరీ నర్మా బీటీ పత్తి విత్తనం బీటీ విత్తనాలతో కల్తీ అయిందనే ఘటన విషయంలో జరిగిన విచారణ సందర్భంగా విచారణ చేసిన సపోరీ కమిటీ ధార్వాడ యూనివర్సిటీలో దాచి ఉంచుకున్న “జర్మి ప్లాజం” ఏ మాత్రమూ సురక్షితంగా లేదని గమనించింది.

ఈ విషయాలన్నీ గమనించినప్పుడు, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలలాగే తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కూడా, జన్యు మార్పిడి పంటల క్షేత్ర పరీక్షలకు ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించవద్దని మేం డిమాండ్ చేస్తున్నాం.

సందేహాలు సూచనలు

రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకుండా సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్న / చేయాలను కుంటున్న రైతులు వివిధ పంటల సస్యరక్షణ విషయంలో తమ సందేహాలను సుస్థిర వ్యవసాయ కేంద్రం (సి.ఎస్.ఎ) కార్యాలయానికి ఫోన్ చేసి, శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకోవచ్చు.

పురుగు మందులు లేని వ్యవసాయం గురించి, పద్ధతుల గురించి, మీ దగ్గర సంపన్నమైన అనుభవాలు వుంటాయి, ఆలోచనలు ఉంటాయి. ఈ పని ఇంకా మెరుగ్గా చేయడానికి సూచనలు, సలహాలు అందిస్తూ 'తొలకరి' కి ఉత్తరాలు రాయండి. వాటిని రాబోయే సంచికలలో ప్రచురిస్తాం.

ఫోన్ నెం: 040 - 27017735

పొలమూ - పొగగొట్టమూ

కోడూరి విజయకుమార్

నా దేశపు ధాన్యాగారమ్మీద ప్రమాణం చేసి
మీ నోళ్ళకింత అన్నమ్ముద్దను అందించే
నా మట్టి వేళ్ళ మీద ప్రమాణం చేసి
నా బతుకు భారాన్ని లాగుతోన్న
ఈ కాడెద్దుల మీద ప్రమాణం చేసి
గ్రామ పొలిమేరల్లో మొలిచిన వాడి
ఫ్యాక్టరీ పొగగొట్టమ్మీద ప్రమాణం చేసి
అయ్యలారా! అంతా నిజమే చెబుతాను
అన్నం తినే నోరు అబద్ధమాడినా అన్నం పెట్టే చెయ్యి
అబద్ధమాడదు
ఎరువు లెక్కలు చేసి, పత్రాలు తీసి, ఏ భారం మోపినా
మోసపోయి మోసేది వెన్నెముకే
వెన్నెముకా, చేతులు తప్ప నోరులేనివాడిని
సింహాసనాలన్నీ నోళ్ళున్న మారాజుల సొంతమైన రాజ్యంలో
అధిక దిగుబడికై వెదజల్లే యూరియా కూడా
తిండి పదార్థమైన కర్సన్‌బాబుల కలికాలంలో
చేతులు మాట్లాడడం నేరమేనని తెలుసు
అపుడెపుడో రాయివేసి, కనిపెట్టు చేసి
మా పొలాల్లో పారని నీరు చూపించారు
అక్కడెక్కడో డ్యాము పెంచితే మట్టి మిగులుతుందని
మా మట్టిపాదాలనీ రోడ్డెక్కించారు
కళ్ళల్లో నీళ్ళు తప్ప పొలాల్లో నీళ్ళు చూసింది లేదు
డ్యాము పెరిగిందో, తరిగిందో మాకు వొరిగింది లేదు
ఊళ్ళో ఫ్యాక్టరీ పడితే మా బతుకుల్లో బంగారం
పండుతుందనీ
దేశఖజానాల్లో డాలర్లు పండుతాయనీ
యంత్రాలు తిరిగితే మా దశ తిరుగుతుందనీ
మా పల్లెచిత్రం కొత్తరంగంలోకి మారుతుందనీ
నిటారు పొగగొట్టమే ఊరికి ఊపిర్లూదుతుందనీ
అక్షరాలు నేర్పినోళ్ళంతా మమ్మల్ని వేలిముద్రల్ని చేసి
అన్నింటికీ అనుమతినిచ్చామని మాయలు చెప్పి
మేం కళ్ళు తెరిచేలోగా ఫ్యాక్టరీ తెరిచారు.
నేల కలుషితం... నీరు కలుషితం... గాలి కలుషితం
ఫ్యాక్టరీ మనుషుల్లో మా మనుషులు కలుషితం
పండింది బంగారం కాదు తండ్రీ!
ఒక్క పంటా పండక మా కడుపుల్లో మట్టి పడింది
యంత్రాలు తిరిగి మమ్మల్ని కూలీల్ని చేశాయి
పొగగొట్టం వూరిని వూదేశాక ఇక్కడెవరూ రైతుల్లేరు తండ్రీ!
మా ఉదయాల్లోని కోడికూతలు మాయమై
మా పసికూనల బెదరగొట్టే సైరన్ శబ్దాలు
మా పల్లె చిత్రంలో పచ్చరంగు మాయమై
దట్టంగా పరచుకున్న నలనల్లని పొగమేఘాలు
ఇవాళ్ళ మా శ్వాస భారం వింతవింత రోగాలతో మా
శరీరాలు భారం
మట్టి చేతులు కూడా మాట్లాడ్తాయి
వాటి మాటల భాష వేరు
మట్టి చేతులు మాట్లాడటం ప్రారంభించేక
నోళ్లున్న మారాజుల సింహాసనాలు కదిలిపోతాయి.



2015 ఖరీఫ్‌లో 7.5 ఎకరాలకు (స్వంత భూమికి) నిజామాబాద్ జిల్లాలో ఒక వరి రైతుకు అయిన ఉత్పత్తి ఖర్చులు (రసాయనాలతో

1.	నారు పోసినది, దుక్కి దున్నినది, నాటు వేసినది, నారులో కలుపు తీసినది, నారుకు పిండి వేసినది	77,
2.	2వ సారి కలుపు తీసినది (180 × 46 మంది)	8.
3.	రెండవ సారి పిండి వేసినది + ఆటో కిరాయి	25,
4.	10-8-2015న పురుగు మందు + బలము మందు	6,
5.	ఒక సంచి యూరియా	
6.	3 సార్లు కలుపు (175 × 85 మంది)	14,
7.	పురుగు మందు కొట్టిన ఖర్చు	1,
8.	మగ కూలీ (300 × 14 మంది)	4,
9.	14-8-2015న 20:20 (13 సంచులు) + యూరియా 1 1/2 సంచి + ఇద్దరు మగ కూలీలు	8,
10.	23-8-2015న పురుగు మందుల ఖర్చు + స్ప్రే చేసేందుకు (3,300 + 1,700)	5,
11.	29-8-2015న పిండి వేసిన ఖర్చు (7 సంచులు) 7 సంచులు 26:26, 2 సంచుల యూరియా, 5 లీటర్లు పురుగు మందు	12,
12.	2-9-2015న పురుగు మందు కొట్టిన ఖర్చు	3,
13.	6-9-2015న కలుపు తీయించడం (47 మంది)	7,
14.	6-9-2015న ఒక మగ మనిషి కూలీ	
15.	10-9-2015న పురుగు మందు కొట్టినవి	4,
16.	13-9-2015న బలము మందు (7 సంచుల యూరియా + 2 సంచుల పొటాష్ + గుళికలు)	8,
17.	13-9-2015న ఆఖరిసారి కలుపు తీసిన ఖర్చు	3,
18.	30-9-2015న పురుగు మందు కొట్టిన ఖర్చు	12,
19.	30-9-2015న దుక్కిలో గడ్డి ఏరిన ఖర్చు (17 × 22)	3,
20.	2-10-2015న 2 సంచుల యూరియా + 2 మగ కూలీలు	
21.	8-10-2015న డి.ఎ.పి + పురుగు మందు	1
22.	11-10-2015న దోమ కొట్టుడు మందు	3,
23.	11-10-2015న ఉల్లి పెట్టినందుకు + మదులు కట్టినందుకు	3,
24.	11-10-2015న పురుగు మందు కొట్టినందుకు	1,
25.	11-10-2015న మినుములు విత్తనాలు (36 కిలోలు)	5,
26.	14-10-2015న పైపులు + ఉల్లినారు	12,
27.	18-10-2015న స్ప్రేయరు + కూలీలు (1,000 + 2,000)	3,
28.	పైపులు ఖరీదు + చిల్లర వస్తువులు	7,
29.	పైపు లైన్ తీసినందుకు	7,
30.	వరి కోత కోసినందుకు	16,
31.	పొలం పర్యవేక్షించే వ్యక్తి నెల జీతం (7,500) (5 × 7,500)	37,

(ఈ ప్రాంతంలో సంవత్సరానికి ఎకరం కౌలు ధర 22000గా వుంది) (రైతు డైరీ ఆధారంగా...)

(మొత్తం 240 బస్తాల ధాన్యం పండింది.)

వినియోగదారులుగా వ్యవసాయదారుల హక్కుల

వ్యవసాయ ఆధారిత దేశమైన మనదేశంలో ఎక్కువ శాతం మందికి జీవనోపాధి కల్పిస్తున్నది వ్యవసాయ రంగం. ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయరంగం అనేక సమస్యలతో కొట్టు మిట్టాడుతోంది. అనేక సమస్యలలో ముఖ్యమైన ఒక సమస్య రైతులు తాము వినియోగదారులమని తెలుసుకోలేక పోవడం. రైతులకు వినియోగదారుల చట్టం గురించి అవగాహన లేక అనేక మోసాలకు గురి అవుతున్నారు. వ్యవసాయానికి సంబంధించిన అనేక వస్తువులను ప్రతి పంట కాలంలో కొనుగోలు చేస్తూ రైతులు అనేక రకాలుగా మోసపోతున్నారు. అలాగే తనకు అందాల్సిన పౌరసేవల గురించి అవగాహన లేక ఎంతో విలువైన సేవలను పొందలేకపోతున్నారు.

వినియోగదారులు అంటే ఎవరు?

వినియోగదారులు అంటే ప్రతిఫలం చెల్లించి వస్తువులు లేక సేవలను కొన్న వ్యక్తిలను వినియోగదారులు అంటారు. ప్రతి ఫలం చెల్లించుటకు వాగ్దానం చేసి లేదా ప్రతిఫలం కొంత చిల్లించి మిగిలినది తరువాత చెల్లించేందుకు వాగ్దానం చేసిన వ్యక్తులను వినియోగదారులు అంటారు. వాయిదాల పద్ధతిలో కొన్న వ్యక్తి యొక్క అనుమతితో ఆ వస్తువులను, సేవలను వుపయోగించుకుంటున్న వ్యక్తులను కూడా వినియోగదారులు అంటారు.

వినియోగదారులుగా రైతులు కొనుగోలు చేస్తున్న వస్తువులు :

వినియోగదారులుగా రైతులు తమ వ్యవసాయ రంగానికి చెందిన అనేక వస్తువులను కొనుగోలు చేస్తుంటారు. వ్యవసాయ పనులలో వుపయోగించే పనిముట్లు, యంత్రాలు, మోటారు పంపుసెట్లు, పంటకు కావలసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కలుపు మందులు కొనుగోలు చేస్తూ వినియోగదారులుగా మారిపోతున్నారు.

వినియోగదారులుగా రైతులకు అందాల్సిన సేవలు :

వినియోగదారులుగా రైతులు వస్తువులను కొను చేయడమే కాకుండా అనేక రకాలైన పౌరసేవలు రైతులకు అవసరం అవుతాయి. ముఖ్యంగా రైతుకు అ వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, వాతా విషయాలు, భూసార పరీక్షలు, నీటి యాజమాన్య పద్ధ సరియైన సమయంలో విద్యుత్ సేవలు, సేం వ్యవసాయం, పంట మార్పిడి, బహుళ పంట విధానం, వంగడాల విషయాలు, ఎరువులు, పురుగుల మం యాజమాన్య పద్ధతులు, బ్యాంకు రుణాలు, పంటల విత్తనాలు,ఎరువుల సబ్సిడీ, గురించి అవగాహన సదస వ్యవసాయ అనుబంధ వృత్తులైన పాడి పరిశ్రమ, కోళ్ల, పరిశ్రమ, పట్టు సంవర్ధన, ఉద్యానపంటల, కూరగాయప గురించి, గ్రీన్‌హౌస్, పాలీహౌస్‌ల గురించి, పంట గిట్టుబాటు ధర కల్పించడం, ఎగుమతి అవకాశా పెంపొందించడం, ఫుడ్ ప్రాసెసింగ్ విధానం, గిడ్డ సేవలు, దళారీ లేని వ్యవసాయ మార్కెటింగ్ విధానం, స సంఘాల ఏర్పాటు, వారి సేవలు, వ్యవసాయ వుత్పత్త నేరుగా ప్రభుత్వం కొనుగోలు చేయడం వంటి అనేక సేవలను ప్రభుత్వం నుండి పొందే హక్కు వినియోగదారు రైతులకు వుంది.

సాధారణ వినియోగదారులుగా రైతులు :

వ్యవసాయ రంగానికి చెందిన వస్తువులను, సే పొందడమే కాకుండా నిత్యజీవితంలో కూడా వస్తువులను, సేవలను పొందుతూంటాడు. తనకు కావ నిత్యావసర వస్తువులు, దుస్తులు, బంగారు నగలు ఇలా రంగాలకు చెందిన వస్తువులను కొంటూ సేవలను పొం వుంటారు. కానీ రైతులకు ఎక్కడా నాణ్యమైన వస్తు సేవలు మాత్రం అందటం లేదు.

వినియోగదారులుగా రైతులు మోసపోతున్న విధానం:

వ్యవసాయరంగానికి చెందిన వస్తువులను కొనుగోలు చేస్తున్నపుడు రైతు యొక్క నిరక్షరాస్యతను, అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ప్రతి విషయంలో రైతులను మోసం చేస్తున్నారు వ్యాపారస్తులు. నాణ్యమైన విత్తనాల గురించి అవగహన లేక నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి రైతులు ఎంతో నష్టపోతున్నారు. ఎరువులు, పురుగు మందుల విషయంలో కల్తీ, నకిలీ మందులను రైతులకు అందజేస్తూ నిలువెత్తునా మోసం చేస్తున్నారు వ్యాపారస్తులు. నాణ్యమైన కరెంటు లేక, నాణ్యమైన మోటరు సెట్లు కొనుగోలు చేయాలనే అవగాహన లేక కూడా రైతులు ఎంతో నష్టపోతున్నారు. పంట వుత్పత్తులను నిల్వ చేసుకోవడానికి సరైన గిడ్డంగులు వుపయోగించుకోక, గిట్టుబాటు ధర లేక, మార్కెటింగ్‌లో దళారీ వ్యవస్థ వల్ల పంట వుత్పత్తులను సరైన ధరకు అమ్ముకోలేక ఇలా ప్రతి విషయంలోనూ రైతులు నష్టపోతున్నారు. బ్యాంకింగ్, సహకార సంఘాలలో రైతులకు అందాల్సిన రుణాలు సరైన సమయంలో అందక, వాటిని ఏ విధంగా పొందాలో తెలుసుకోలేక, ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకొచ్చి తెచ్చిన అప్పులు తీర్చలేకపోతున్నారు. పంటల బీమా, ఇతర ప్రభుత్వ పథకాల గురించి సరైన అవగహన లేకపోవడంతో ఎంతో చక్కటి పథకాలను వుపయోగించుకోలేక అభివృద్ధికి అమడ దూరంలోనే వుంటున్నారు. ఈ విధంగా అనేక వినియోగపరమైన విషయాలపై అవగాహన లేక రైతులు వినియోగదారులై వుండి కూడా ఎన్నో ఇబ్బందులకు, మోసాలకు గురి అవుతున్నారు.

నిత్య జీవితంలో రైతులకు, వారి కుటుంబసభ్యులకు సరైన విద్య లేకపోవడం, వాటిని పొందే విషయం తెలవకపోవడం, సరైన ఆరోగ్య విధానంపై అవగాహన లేక ఎన్నో వ్యాధులకు గురై ఎంతో విలువైన ప్రాణాలను సైతం పోగొట్టుకుంటున్నారు.

విత్తన ఉత్పత్తిదారులుగా, కంపనీలకోసం కంపనీలు ఇచ్చే పేరంటల్ లైన్స్‌ను వాడి విత్తనాలు పండించి ఇచ్చే రైతులు, ఆ విత్తనాలు సరిగా మొలవక, తీవ్ర నష్టం జరిగి వినియోగదారులుగా నష్టపోతున్నారు.

వినియోగదారుల హక్కుల చట్టం ఏవిధంగా వుపయోగపడుతుంది:

రైతులు వినియోగదారులే కాబట్టి హక్కుల చట్టంలో వున్న నిబంధనలకు అనుగుణంగా తాము కొనుగోలు చేస్తున్న ప్రతి వస్తువును ముందుగా పరిశీలించి కొనుగోలు చేయవలెను. ఒక వేళ కొనుగోలు చేసిన వస్తువులలో నాణ్యతా ప్రమాణాలు లేని యెడల కొనుగోలు రసీదు వున్నచో ఆ వ్యాపారస్తునిపై, తయారు చేసిన కంపెనీపై వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి నష్ట పరిహారాన్ని పొందవచ్చు.

అనుచిత వ్యాపార పద్ధతులను వుపయోగించి మోసం చేసిన వారిపై, నకిలీ, కల్తీ వస్తువులను అమ్ముతున్న వ్యాపారస్తులపై సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదు చేసి వాటిని అరికట్టవచ్చు. అధిక ధరలకు అమ్ముతున్న వ్యాపారులపైన, బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వ్యాపారస్తులను గుర్తించి అధికారులతో చర్చించి వారిపై చట్ట పరమైన చర్యలకు సహకరించవచ్చు.

కాలుష్య రహిత గాలి, నీరు, ఆహారం మరియు పర్యావరణం పొందే హక్కు మనకు చట్టం అందించింది కాబట్టి వాటిని ఎవరైనా అతిక్రమిస్తే వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకొనే అవకాశం కల్పించవచ్చు. సేవలలో ముఖ్యంగా వైద్యం, విద్య, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, విద్యుత్, బ్యాంకింగ్, రవాణా, ఇన్సూరెన్స్, న్యాయస్థానంలో ఎలాంటి అలసత్వం, అవినీతి కల్గిన వారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం మనకు ఈ చట్టం కల్పిస్తుంది. ప్రతి సేవల గురించీ సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని తెలుసుకొని ఇలాంటి నాణ్యమైన సేవలను పొందే హక్కు మనకుంది.

తెలంగాణ వినియోగదారుల హక్కుల సంస్థ పాత్ర:

తెలంగాణ వినియోగదారుల హక్కుల సంస్థ నిరుపేద, మధ్య తరగతి ప్రజానీకాన్ని మార్కెట్ మోసాలనుండి, కల్తీ సరుకుల నుండి తమను తాము కాపాడుకునేలా జాగృత పరచడానికి, వినియోగదారుల చట్టాలను అమలయ్యేలా చూడడానికి కృషి చేస్తుంది. వినియోగదారుల పరిరక్షణ కొరకు పనిచేస్తున్న వ్యవస్థలకు చేయూతనిస్తుంది.

రాష్ట్ర, జిల్లా, మండల మరియు గ్రామస్థాయి కార్యవర్గ సభ్యులను సమీకృత పర్చి వారికి అవసరమైన శిక్షణను అందజేసి, దైనందిన ప్రజా జీవితంలో జరుగుతున్న అనుచిత వ్యాపార ధోరణుల నుండి రక్షించుకొనడానికి కావలసిన కార్యక్రమాలను చేపట్టేలా సమాయత్త పరుస్తుంది.

వస్తు మరియు సేవల వినియోగంలో జరుగుతున్న మోసాలు, అధిక ధరలు, బ్లాక్ మార్కెటింగ్, నకిలీ, కల్తీ, ఏకాధిపత్య, అనుచిత వ్యాపార ధోరణులపై మరియు నాణ్యత లేని సేవలపై నిఘా కార్యక్రమాలు చేపడుతుంది.

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కాలుష్య రహిత సమాజం కోసం పాటుపడుతుంది.

వస్తు మరియు సేవలలో మోసాలు జరిగి వినియోగపు హక్కులు హరించబడిన స్త్రీలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, నిరుపేదలకు, మరియు గిరిజనులకు వుచిత న్యాయ సలహానందించడమేగాక కోర్టు ఖర్చుల నిమిత్తం ఆర్థిక తోడ్పాటు నందించడం జరుగుతుంది. వినియోగదారుల ప్రయోజనాలను పెంపొందించే విధానాలను రూపొందించడంలో మరియు వాటిని అమలు పరచడంలో న్యాయ, చట్ట వ్యవస్థలకు తెలంగాణ వినియోగదారుల హక్కుల సంస్థ తోడ్పాటునందిస్తుంది.

ప్రభుత్వ పౌర సేవల విషయంలో విద్య, వైద్యం, ప్రజారోగ్యం, ఆహార పంపిణీ, బ్యాంకింగ్, రవాణా, విద్యుత్ రంగాలలో పారదర్శక అవినీతి రహిత పరిపాలనను ప్రోత్సహిస్తుంది.

సేవలు:

1. సామాన్య గ్రామీణ, పట్టణ ప్రజలకు వినియోగదారుల హక్కుల చట్టాలపై అవగాహన కల్పించడం.
2. వస్తు మరియు సేవ వినియోగంలో మార్కెట్‌లో జరుగుతున్న అనుచిత వ్యాపార ధోరణులపై చైతన్యపర్చడం.
3. పౌర సేవల విషయంలో నీతికరమైన పాలనను ప్రోత్సహించడం.
4. వాతావరణ కాలుష్య కారకాలను నియంత్రించుటకు తోడ్పడడం.
5. వస్తు సేవల వినియోగంలో మోసానికి, అవినీతికి గురైన ఆయా రంగాల వినియోగదారులకు వుచిత న్యాయ సలహా మరియు ఆన్‌లైన్ సేవలు.

మహబూబ్‌నగర్ జిల్లాలో రైతులతో సమావేశం



వినియోగదారులుగా రైతుల హక్కుల గురించి అవగాహన కల్పించడానికి తెలంగాణా రాష్ట్ర వినియోగదారుల హక్కుల సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 24న మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్శిటీ క్యాంపస్‌లో 500 మంది రైతులతో బహిరంగసభ జరిగింది. ఈ సభకు సంస్థ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షత వహించగా, సమావేశంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥ జి.వి. రామాంజనేయులు, రైతు స్వరాజ్యవేదిక నాయకులు కన్నెగంటి రవి పాల్గొని ప్రసంగించారు.

కొత్త భూ సేకరణ, పునరావాస చట్టం కల్పించిన హక్కులను జీ.వోల ద్వారా కాలరాస్తున్న తెలంగాణా ప్రభుత్వం

దేశ వ్యాప్తంగా దశాబ్దాల పాటు అభివృద్ధి పేరుతో భూములు, బతుకులు కోల్పోయిన లక్షలాది మంది ప్రజల బలిదానాలు, పోరాటాల ఫలితంగా వచ్చిన చట్టం భూసేకరణ, పునరావాసం, పునరాశ్రయంలో సమంజసమైన నష్టపరిహారం, పారదర్శకత హక్కు చట్టం, 2013. ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా, ఏ ప్రజా ప్రయోజనం కోసమైనా, ఏ భూమిని అయినా తీసుకోవాలనుకుంటే తప్పని సరిగా ఈ చట్టం ద్వారా మాత్రమే సేకరించాలి. అది ప్రభుత్వ, అసైన్డ్, పట్టా వంటి ఏ భూమి అయినా కావచ్చు.

భూ సేకరణ పారదర్శకంగా, న్యాయబద్ధంగా, సరైన అవసరం కోసమే, కనీస స్థాయిలో మాత్రమే జరగాలని, అవి నిర్ణయించడంలో ప్రజల భాగస్వామ్యం వుండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో భూమిని, బతుకుతెరువును కోల్పోతున్న కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితి ముందు కన్నా మెరుగ్గా వుండేలా చూసే బాధ్యత ప్రభుత్వాలదేనని ఈ చట్టం స్పష్టం చేస్తుంది. ఈ చట్టం సొంత భూములు కోల్పోయే వారితో పాటు, ఆ భూముల మీద ఆధారపడి బతుకుతున్న వారిని కూడా ప్రభావితులుగానే పరిగణిస్తుంది. అది వ్యవసాయ కార్మికులు కావచ్చు. ఆ గ్రామంలో వుండే ఇతర వృత్తుల వారు కావచ్చు. వారికి కూడా నష్టపరిహారం, పునరావాసం హక్కుగా కల్పిస్తుంది.

ప్రభుత్వం చెప్పే ప్రయోజనం నిజంగా ప్రజా ప్రయోజనమేనా, వాస్తవంగా అడిగినంత భూమి ప్రతిపాదిత ప్రాజెక్టుకు కావాలా, ప్రతిపాదిత ప్రాజెక్టు వలన ఏ ఏ వర్గాల ప్రజలు ఏ విధంగా ప్రభావితమవుతారు, ఏమి లాభాలు కలుగుతాయి. ఏఏ నష్టాలు కలుగుతాయి. ప్రభావితమవుతున్న ప్రజల అభిప్రాయాలేమిటి, ఏఏ వర్గాల ప్రజలకు ఎంత, ఎటువంటి పరిహారం, పునరావాసం, పునరాశ్రయం కల్పించాలి వంటి విషయాలను సమగ్రంగా అధ్యయనం చేసి ప్రజలకు తెలిపి మొత్తం ప్రక్రియలో పారదర్శకత తెచ్చేందుకే ఈ చట్టంలో సామాజిక ప్రభావ మదింపు తప్పని సరి చేశారు.

- సామాజిక ప్రభావ మదింపు ప్రక్రియలో ఇంటి ఇంటికీ తిరిగి సర్వే చేయాల్సి వుంటుంది. గ్రామ సభలు నిర్వహించాల్సి వుంటుంది. అన్ని వివరాలు ప్రజల ముందు బహిరంగంగా వుంచి వివరించాల్సి వుంటుంది. ఈ మొత్తం ప్రక్రియకు తగిన సమయం కూడా ఇవ్వబడింది. మొత్తం చట్టానికి సామాజిక ప్రభావ మదింపు గుండెకాయ వంటిది. దీని ద్వారా ప్రజలకు అన్ని విషయాలు తెలుస్తాయి, వారికి ప్రభుత్వం జవాబు చెప్పాల్సిన పరిస్థితి వుంటుంది. వారికి జరిగే నష్టాన్ని ఖచ్చితంగా అంచనా వేసి ఆ నష్టాన్ని పూడ్చడానికి తగిన పరిహారం ఇవ్వాల్సి వుంటుంది. తద్వారా అపరిమిత భూ దందా, పేదల భూములు చవకగా పరిశ్రమలకు కట్టబెట్టడం వీలు కాదు. అందుకనే ప్రభుత్వాలు ఈ ప్రక్రియను ఇష్టపడటం లేదు.
- సామాజిక ప్రభావ మదింపు చేయకుండా తప్పించుకోవడానికి, భూమి కోల్పోతున్న వారికి చట్టం ద్వారా వచ్చే వాటి కన్నా తక్కువ నష్టపరిహారం, పునరావాసం ఖర్చులు చెల్లించడానికి, భూమిలేని ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు నష్టపరిహారం, పునరావాసం పూర్తిగా ఎగవేయడానికి, మొత్తంగా తెలంగాణా రాష్ట్రంలో కొత్త భూ సేకరణ, పునరావాస చట్టం అమలు చేయకుండా ఉండడానికి తెలంగాణ ప్రభుత్వం దొంగ దారులు వెతుకుతుంది. ఆ దారులే జీ.వో. 123, 190 మరియు 214.
- ప్రజాప్రయోజనం కోసం స్వచ్ఛంధంగా భూములు

ఇవ్వడానికి ముందుకు వచ్చే భూ యజమానుల నుండి ఒప్పంద ధరపై భూములను త్వరితగతిన స్వాధీనం చేసుకోవడానికి జీ.వో 123 వీలు కల్పిస్తుంది. భూ యజమానులు స్వచ్ఛంధంగా ఇస్తున్నారు కాబట్టి, బలవంతపు సేకరణ చేయట్లేదు కాబట్టి 2013 చట్టం అవసరం లేదు అనేది ప్రభుత్వ వాదన. అయితే ఇందులో స్వచ్ఛంధం అనే పదమే ఒక పెద్ద అబద్ధం. రైతులకు వేరే దారి లేదని, ఒప్పుకోకపోతే ఇంత కన్నా తక్కువ డబ్బులు, ఇంకా ఆలస్యంగా వస్తాయని, కోర్టుల చుట్టూ తిరగాల్సి వుంటుందని, భూములు త్వరగా ఇచ్చేస్తే పరిశ్రమలు త్వరగా వచ్చి, అందరికీ ఉద్యోగాలు వచ్చేస్తాయని నోటి మాటలు చెప్పి, బెదిరించి రైతులతో సంతకాలు పెట్టించుకుంటున్నారు. ఈ బెదిరింపులకు, నిస్సహాయ స్థితికి లొంగిన రైతులు మళ్లీ మనసు మార్చుకోకుండా, వేరే ప్రజాసంఘాలు, పార్టీలు వారికి భరోసా ఇచ్చే అవకాశం ఇవ్వకుండా అభ్యంతరాలు చెప్పే సమయాన్ని 15 రోజుల నుండి 7 రోజులకు (జీ.వో. 190 ద్వారా) కుదించారు. కొత్త భూ సేకరణ చట్టంలో ఆ వ్యవధి 60 రోజులు వుండింది.

ఈ ఒప్పందంలో చెల్లించే పరిహారం భూమి విలువ, జీవనోపాధికి కలిగే నష్టం, పునరావాసం ఖర్చులు అన్నింటికీ సమానమని, ఒకసారి ఈ మొత్తం అందుకున్న తరువాత ఇంక ఏవీ అదనంగా అడగడానికి వీల్లేదని ప్రభుత్వం పేర్కొంది. అయితే తరువాత జీ.వో 214 ద్వారా పునరావాసం ఖర్చులు అనే పదం తొలగించింది. అంటే భూమి ఇచ్చిన వారికి ఈ జీ.వో 123 ద్వారా ఇచ్చే పరిహారానికి అదనంగా పునరావాసం కల్పిస్తారా, కల్పిస్తే ఏ చట్టం కింద కల్పిస్తారు. లేదా అసలు పునరావాస హక్కులు కల్పించడం లేదా అనే విషయాల పై స్పష్టత లేదు. మరి ఆ భూములపై ఆధారపడిన ఇతరులకు ఏ విధంగా, ఎంత పరిహారం,పునరావాసం కల్పిస్తారో చెప్పలేదు. ఈ ఒప్పందం ప్రకారం భూములు కోల్పోతున్న రైతులకు కానీ, ఆ భూములపై ఆధారపడ్డ కూలీలకు కానీ, ఇతర వృత్తుల వారికి, స్థానికంగా వున్న వారికి గానీ కొత్తగా వస్తాయని చెపుతున్న పరిశ్రమల్లో ఉపాధికి ఏ విధమైన భరోసా లేదు.

- ఈ జీ.వో ద్వారా ఏ 10-20 ఎకరాలో సేకరిస్తే ఫర్వాలేదు. కానీ ఒకే ప్రాంతంలో వందల, వేల ఎకరాల భూమిని ఈ పద్ధతిలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సేకరిస్తుంది. ముచ్చర్ల ఫార్మా సిటీ కావచ్చు. ప్రాణహిత ప్రాజెక్టులో భాగంగా రిజర్వాయర్లు కావచ్చు. యాదాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం కావచ్చు. జహీరాబాద్ నిమ్జ్ కావచ్చు, ఇంకా ఇతర సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల పేరు మీద కావచ్చు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధం. ఎందుకంటే ఆ భూములలో వ్యవసాయం, ఉత్పత్తుల సేకరణపై ఆధారపడి బతుకుతున్న వ్యవసాయ కూలీలు, ఇతర వృత్తుల వారికి ఏ విధమైన నష్టపరిహారం, పునరావాసానికి ఈ జీ.వో 123లో అవకాశం లేదు. చట్టంలోని సెక్షన్ 3(సి) ప్రకారం వారు కూడా ప్రభావిత కుటుంబాలే. భూ యజమానులు తమ భూములు ఇచ్చేయడానికి అంగీకరించినంత మాత్రాన వీరి పట్ల చట్టపరంగా వున్న బాధ్యత నుండి ప్రభుత్వం తప్పించుకోలేదు. అయినా భూమిని వ్యవసాయం నుండి ఇతర అవసరాలకు మళ్లించినప్పుడు జీవనోపాధి కోల్పోతున్న వారికి న్యాయం చేయవలసిన కనీస బాధ్యత ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికై రాజ్యాంగ బద్ధంగా పాలన చేయాల్సిన ప్రభుత్వానికి ఉన్నదా లేదా? భూ యజమానుల దగ్గర జీ.వో 123 ప్రకారం భూములు తీసుకున్నా ఆ భూముల పై ఆధారపడిన ఇతర కుటుంబాలకు 2013 చట్టంలోని పునరావాస ప్రక్రియను వర్తింప చేయాల్సిందే.
- జీ.వో 123 ద్వారా భూ యజమానులకైనా న్యాయం జరుగుతుందా అంటే అదీ లేదని చెప్పాలి. రిజిస్ట్రేషన్ విలువకు, వాస్తవ మార్కెట్ విలువకు వున్న పెద్ద తేడాను అడ్డుపెట్టుకుని వారిని వంచించి ప్రభుత్వం

తను చెప్పే రేటుకు వారిని బలవంతంగా వప్పిస్తుంది. 2013 చట్టం మార్కెట్ విలువకు నాలుగు రెట్ల వరకు భూమికి పరిహారం ఇవ్వచ్చు అని చెబితే తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం దానిని మూడు రెట్లకు కుదించింది. ఈ విషయం చెప్పకుండా చట్టం ప్రకారం మూడు రెట్లే వస్తుందని నమ్మించి, మరో లక్ష, రెండు లక్షలు ఎంతో ఉదారంగా, అదనంగా ఇస్తున్నట్లు నాటకం ఆడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న మొత్తం చూస్తే రిజిస్ట్రేషన్ ధరకు దాదాపు నాలుగు రెట్లే వుంటుంది. అంటే జీ.వో 123 ద్వారా భూములు ఇవ్వటం వలన రైతులకు అదనంగా వచ్చే పరిహారం పెద్దగా ఏముండదు. అయితే తొందరగా డబ్బులు వచ్చేస్తాయని ప్రభుత్వం చెబుతుంది. కానీ వారు కోల్పోతున్నది చెప్పడం లేదు. ఈ జీ.వో ప్రకారం భూములు ఇవ్వడం ద్వారా వారు పునరావాస, ప్రత్యామ్నాయ ఉపాధి హక్కులను కోల్పోతున్నారు. అలాగే ప్రభుత్వం తమను మోసం చేసిందని తెలిసిన తరువాత ఎక్కువ పరిహారం కోసం కోర్టును ఆశ్రయించే హక్కును కోల్పోతున్నారు.

- కొత్త చట్టం షెడ్యూల్ 2 ప్రకారం ప్రతి ప్రభావిత కుటుంబానికి భూమికి పరిహారంతో పాటు ఒకరికి ఉద్యోగం లేదా ఒకే సారి 5 లక్షల రూపాయల చెల్లింపు లేదా నెలకు 2,000 రూపాయల చొప్పున 20 సంవత్సరాల పాటు అది కూడా ప్రతి ఏడాది కొంత పెంపుతో భృతి లభిస్తాయి. ఇళ్లు కోల్పోతే ఇళ్ళు, పునరాశ్రయ ఖర్చులు,ఉపాధికి అవసరమైన శిక్షణ మొదలగునవి లభిస్తాయి. ఇవేమీ ప్రభుత్వం భూ యజమానులకు చెప్పడం లేదు. వీటిని మిగుల్చుకుని ఎకరాకి ఒక లక్షా - రెండు లక్షలు అదనంగా ఇస్తున్నట్టు చెప్పి సొంత ప్రజలనే మోసం చేస్తుంది. అంతే కాకుండా చట్టం ప్రకారం సాగునీటి ప్రాజెక్టుల్లో భూమి కోల్పోయిన వారికి భూమికి భూమిని పరిహారంగా ఇచ్చి, అదనంగా పునరావాసం ఖర్చులు, హక్కులు కల్పించాలి. జీ.వో 123లో ఆ ముచ్చటే లేదు.
- కొత్త చట్టం సెక్షన్ 41 ఎస్.సి., ఎస్టీ లకు ప్రత్యేక హక్కులు కల్పించింది. వారికిచ్చిన భూములు అన్యాక్రాంతమయితే ఆ భూములు తిరిగి ఇచ్చి ఆ భూములపై పరిహారం వారికే ఇవ్వాలని, వారి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక చేయాలని, సాగునీటి ప్రాజెక్టుల కోసం వారెంత భూమి కోల్పోతే అంత భూమికి భూమి కల్పించాలని వంటి ఎన్నో అంశాలున్నాయి. అవేవీ జీ.వో 123 లో భూతద్దం పెట్టి వెతికినా కనపడవు. అలాగే అసైన్డ్ భూములను కూడా పట్టా భూములకు సమానంగా పరిగణించాలని, పట్టా భూములతో సమానమైన భూ సేకరణ ప్రక్రియ, పరిహారం, పునరావాసం కల్పించాలని చట్టంలో స్పష్టంగా చెప్పారు. కానీ ఈ విషయం దాచి ప్రభుత్వం అసైన్డ్ భూములను చట్టం ప్రకారం కాకుండా పట్టా నిబంధనల ప్రకారం తీసుకుని మార్కెట్ రేటు కన్నా తక్కువ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నది.
- భూ సేకరణ వల్ల భూ యజమానులే కాదు. ఆ భూములపై ఆధారపడిన ఎంతో మంది ఇతరులు కూడా ప్రభావితమవుతారు అనేది ప్రభుత్వాలే ఒప్పుకున్న సత్యం. దాని ఆధారంగానే ఇది వరకటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2005లో జీ.వో 68 ద్వారా పునరావాస విధానాన్ని తీసుకు వచ్చింది. అందులో భూమి లేని వారికి కూడా నష్టపరిహారం, జీవన భృతి, శిక్షణ, ఉపాధి అవకాశాలు వంటివి వున్నాయి. దాదాపు ఈ అంశాలనే 2013 చట్టంలో కూడా పొందుపరిచారు. కేంద్ర చట్టాన్ని, రాష్ట్రంలో ఇప్పటికే అవలంభించిన విధానాల్ని కాదని న్యాయపరంగానూ, నైతికంగానూ చెల్లని కొత్త జీవోలను తీసుకొచ్చి తెలంగాణా ప్రభుత్వం తక్కువ ఖర్చుతో వేగంగా భూములను గుంజుకుంటుంది. ఇది బాధ్యత లేని వ్యాపార సంస్థలు, వ్యక్తులు చేసే పని కాని ఒక ప్రభుత్వం అందునా వనరుల దోపిడీ జరుగుతుందని ఉద్యమం చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చేయాల్సిన పని కాదు. *- రవి కుమార్, న్యాయవాది*

తెలంగాణా రాష్ట్రంలో పంటల ఉత్పత్తి ఖర్చు ఆధారంగా 2016-17కు గాను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫారసు చేసిన ధరలు (క్వింటాలుకు)

ప్రతి సంవత్సరం లాగానే 2016-17 సంవత్సరానికిగాను తెలంగాణా రాష్ట్రంలో పంటల ఉత్పత్తికి అవుతున్న ఖర్చుల ఆధారంగా పంటల మద్ధతు ధరలను ప్రకటించాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయశాఖ కేంద్రానికి నివేదిక పంపింది. ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో క్వింటాలు ధాన్యం (ఏ గ్రేడ్) ఉత్పత్తి ఖర్చు 2,657 రూపాయలు. క్వింటాలు పత్తి ఉత్పత్తి ఖర్చు 5,395 రూపాయలు. క్వింటాలు కంది ఉత్పత్తి ఖర్చు 6,840 రూపాయలు. క్వింటాలు నువ్వులు ఉత్పత్తి ఖర్చు 6,798 రూపాయలు. మొత్తం మీద అన్ని పంటల ఉత్పత్తి ఖర్చులూ గణనీయంగా పెరుగుతున్నాయి. దిగుబడులు ఆమేరకు పెరగడం లేదు. ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి 2016-17 సంవత్సరానికి మద్ధతు ధరలను ప్రకటించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం రాసింది.

2016-17లో పంటలకు రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిన ధరలు (క్వింటాలుకు)

క్ర.సం	పంట	ధర	క్ర.సం	పంట	ధర
1.	ధాన్యం - గ్రేడ్ ఏ	3,986	8.	పొద్దు తిరుగుడు	8,911
2.	ధాన్యం - సాధారణ	3,118	9.	వేరుశనగ	7,186
3.	కందులు	10,216	10.	సోయాచిక్కుడు	4,735
4.	నువ్వులు	10,198	11.	జొన్న	3,740
5.	పత్తి	8,092	12.	సజ్జలు	3,206
6.	పెసలు	8,878	13.	రాగులు	3,308
7.	మినుము	7,595	14.	మొక్కజొన్న	2,824





రాష్ట్ర ప్రభుత్వం, కేవలం కేంద్రానికి ఉత్తరం రాసి చేతులు దులుపు కోవడంతో సరిపెట్టకుండా, రాష్ట్రంలో అవుతున్న వుత్పత్తి ఖర్చుకు, తాను కేంద్రానికి సిఫార్సు చేసిన ధరల కనుగుణంగా, రాష్ట్ర రైతులకు ధరలను చెల్లించేందుకు పూనుకోవాలి.




















పేపాల్ (Paypal) సంస్థ చెన్నైలో నిర్వహించిన Opportunity Hack-2015 పోటీలో సుస్థిర వ్యవసాయ కేంద్రం (సి.ఎస్.ఎ) రూపొందించిన Ekrishi App రెండవ బహుమతిని పొందింది. ఈ కార్యక్రమంలో తన్నీరు శ్రీ హర్ష, అతని టీం పాల్గొన్నారు.

5/Dlgs/2013 Dated at hyd-2 the 23-10-2013 upto October 2015 January-2016 Published on 28-12-2015 Posted on 30-12-2015


PRINTED, PUBLISHED and OWNED BY M.LEELA PRASAD, PRINTED AT M/S NAVYA PRINTERS, RAJBHAVAN ROAD, SOMAJIGUDA, HYDERABAD, PUBLISHED AT 16-11-741/1/A/3, MOOSARAM BAGH, HYDERABAD-500 036. EDITOR : Dr. G.V. RAMANJANEYULU

40

పుస్తకం సంఖ్య	KLVA102M2[illegible]
పుస్తకం పేరు	తొలకరం
తారీఖు	07 February 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	41
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	s/c :sharmila
పేజీలు విడదీసినది	s/c .sharmila
స్కాన్ చేసినది	Apcom
పరీక్ష చేసినది	HEMA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good